# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3, అక్టోబర్ 2023 16 పేజీలు


## గాంధీ ఆశయాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



2లో...

సమస్యలతో బాధపడే మహిళలకు సఖి కేంద్రం అండగా నిలుస్తుంది 9లో

## నేడు యువ నాయకుడు మంత్రి కేటిఆర్ పర్యటన

- జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలు
- జగిత్యాలలో డబుల్‌బెడ్‌రూం, జిల్లా ఎస్పీ నూతన భవనం, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ప్రారంభం
- ధర్మపురిలో మాతాశిశు సంరక్షణ కేంద్రం, పైలాన్ పలు అభివృద్ధి పనులు ప్రారంభం



యువ నాయకుడు మంత్రి కేటిఆర్ మంగళవారం జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాలలో పలు ప్రారంభోత్సవాలతో పాటు భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. మొదట హైదరాబాద్ సిఎం క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం ఉదయం 8.50 గంటలకు బయలుదేరి ఉదయం 9.00 గంటలకు చేరుకోని హెలిప్యాడ్ ద్వారా 9.45 గంటలకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణంలో ల్యాండ్ కానున్నారు. 2లో...

## భక్తితోనే మనిషి సన్మార్గంలో ప్రయాణం

ఈనెల 7వ తేదీన భారీ శోభయాత్ర

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



9లో...

**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** భక్తి ఉన్నప్పుడే భయం ఉంటుందని, భయం ఉన్నప్పుడే మనిషి క్రమశిక్షణతో సన్మార్గంలో పయనిస్తాడని బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

## ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

- రేషన్‌కార్డుల జారీ జాప్యం.. సంక్షేమానికి దూరం
- పని చేయని ఆన్‌లైన్ వెబ్ సైట్
- కార్డుల్లో పేర్లులేక సంక్షేమ పథకాలు నోచుకోని అర్హులు
- పేరు తొలగింపుకే మొగ్గు చూపుతున్న సర్కారు
- కార్డు లేక ఇబ్బందులు పడుతున్న జనం

2లో...







# పెద్దపల్లిలో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన





**- పెద్దపల్లి సబ్ డివిజన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**
**- రక్తదానం చేసిన 6166 మంది**
**- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ పని తీరు భేష్**
**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రామగుండం కమీషనరేట్ పోలీసు శాఖ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల మైదానంలో రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమీషనర్రెమా రాజేశ్వరీ, కలెక్టర్ సతీమణి హమ్నా మరియం ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా 6,166 మంది రక్తదానం చేశారు. ఇంత పెద్ద మొత్తంలో బ్లడ్ డొనేషన్ గతంలో ఎక్కడా జరగనందున వివరాలను ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదుకు పంపుతున్నట్లు పెద్దపల్లి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో ఏడు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లు, 14 ప్రభుత ్వ బ్లడ్ బ్యాంక్‌లు సమీకరించిన రక్త యూనిట్లను తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంల పెద్దపల్లి



ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, ఏసిపిలు తుల శ్రీనివాస రావు, ఎడ్ల మహేష్, సిఐలు అనిల్, జగదీష్, ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు మహేందర్, విజయేందర్, వెంకటేష్, రాజు వర్ధన్ తదితరులున్నారు. అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్, జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్, వైస్ చైర్మన్ తూం రవీందర్, వెంకటేశ్వర రావు, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, జిల్లా సభ్యులు, యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హరిత టూరిజం హోటల్‌ను ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామ శివారులో స్టేట్ హైవే ప్రక్కన తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన హరిత టూరిజం హోటల్‌ను పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్‌నేత, తెలంగాణ రాష్ట్ర టూరిజం కొప్పుల ఈశ్వర్,డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ నేతృత్వంలో వ్యవసాయ రంగం, గ్రామీణ అభివృద్ధి వ్యవస్థ,రహదారుల నిర్మాణం, విద్య,వైద్య, రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించి దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు.60 సంవత్సరాలలో సాధించలేనిది 9 ఏండ్లలో తెలంగాణ అభివృద్ధి సాధించిందని, దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు.ధర్మపురి పుణ్యక్షేత్రం అభివృద్ధికి 100 కోట్లు,యాదాద్రి చిన్న దేవాలయం దాదాపు 2000 వేల కోట్లుతో తెలంగాణ తిరుపతి దేవాలయంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని కొనియాడారు.రాబోయే ఐదేళ్లలో కోటిలింగాల టెంపుల్ సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటుందని,అంతే కాకుండా బోటింగ్ పర్యాటక ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ధర్మపురి, గూడెం, కోటిలింగాల, కొండగట్టు, వేములవాడ వెళ్లి వచ్చే భక్తులు సౌకర్యం కోసం హరిత హోటల్ నిర్మించామన్నారు. ఎంపిపి కూనమల్ల లక్ష్మి,జెడ్పిటిసి సుధారాణి,డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, క్రికెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,చల్లూరి రామచంద్రంగౌడ్,జూపాక కుమార్, భరత్,మూగల సత్యం,బిడారి తిరుపతి,తిరుమల చారి,పోడేటి సతీష్,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు యువ నాయకుడు మంత్రి కెటిఆర్ పర్యటన

మొదటి పేజి తురువాయి..

ఉదయం 10.00 గంటలకు జిల్లా కేంద్రంలో నూతనంగా రూ.38.4 కోట్లతో నిర్మించిన సమీకృత పోలీస్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి,అనంతరం టిఆర్‌నగర్‌లో గల డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించనున్నారు.జగిత్యాల పట్టణ పరిధిలోని మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో రూ.280 కోట్లతో నిర్మించిన 3722 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించనున్నారు.అలాగే అనంతరం జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ రోడ్డులో రూ.4.50 కోట్లతో నిర్మించిన సమీకృత వెజ్,నాన్‌వెజ్ మార్కెట్‌ను మంత్రి ప్రారంభించనున్నారు.అనంతరం 11.30 గంటలకు పట్టణంలోని పాత బస్టాండ్ వివేకానంద మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొని లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పట్టాలు ఇవ్వనున్నారు.అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఉన్న హెలిప్యాడ్‌కు వద్దకు చేరుకొని ధర్మపురి బయలుదేరుతారు.అనంతరం మధ్యాహ్నం 1.00 గంటలకు ధర్మపురి కెడిసిసి బ్యాంక్ సమీపంలో హెలిప్యాడ్ ల్యాండ్ కానున్నది.ఆ తర్వాత ధర్మపురిలో మాతా శిశు కేంద్రాన్ని ప్రారంభించి పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ధర్మపురిలోని కాలేజి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కెటిఆర్ ప్రసంగించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు ధర్మపురిలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకొని మధ్యాహ్నం 3.30 గంటలకు హెలిప్యాడ్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు వెళ్లనున్నారు.మంత్రి కెటిఆర్ రాక సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మంత్రి కెటిఆర్ ప్రారంభించనున్న డబుల్‌బెడ్‌రూం, నూతన ఎస్పీ కార్యాలయం,వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభను పరిశీలించారు. మంత్రి కెటిఆర్ జగిత్యాల జిల్లా రాకతో జగిత్యాల,ధర్మపురి పట్టణాల్లో ప్లెక్సీలతో కటౌట్స్ నిండిపోయాయి.మంత్రి కెటిఆర్ వస్తున్న సందర్భంగా జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభలను విజయవంతం చేయాలని మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.

# ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

మొదటి పేజి తురువాయి..

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ సర్కారు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ ఫలాలు పొందేందుకు రేషన్ కార్డులు లేని అర్హులు పొందలేకపోతున్నారు. కొన్నేళ్లుగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో అందించే నూతన రేషన్ కార్డుల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు ఉంటేనే అర్హులుగా ఆదేశాలు ఉండడంతో లక్షల మంది లబ్ధిపొందలేక నష్టపోతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్త రేషన్ కార్డులు పొందేందుకు పౌరసరఫరాల శాఖలో వేల సంఖ్యలో దరఖాస్తులు మూలకు పడి మూలుగుతున్నాయి. నిన్నటి వరకు తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల ఆరోగ్య బీమా ఉచితంగా అందించేందుకు రేషన్ కార్డులో పేర్లు ఉన్నావారికే అని చెప్పడంతో, కొత్త రేషన్‌కార్డులు లేని వారు అనర్హులుగా మిగిలిపోయారు. దీంతో కొన్ని లక్షల్లో మంది ఈ హెల్త్ ఇన్స్యూరెన్స్‌కు దరఖాస్తు చేసుకోలేకపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా పేర్లు నమోదు చేసుకునే వారికి ఆవకాశం కల్పించింది. తర్వాత ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. పుట్టిన పిల్లల పేర్లు, కొత్తగా అత్తారింటికి వచ్చిన కోడళ్ల పేర్లు రేషన్ కార్డుల్లో నమోదు కాకపోవడం వల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అర్హత పొందలేకపోతున్నారు. అదేవిధంగా రేషన్ కార్డులు లేని వారు ఆరోగ్య సేవలకు దూరమవుతున్నారు. ఆయుష్మాన్ కార్డుకు అర్హత సాధించడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైనా తర్వాత 2016లో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. అప్పుడు కూడా కొన్ని మాత్రమే జారీ చేసి, చేతులు దులుపుకుంది. అప్పటి నుంచి కార్డుల కోసం దరఖాస్తు



చేసుకున్న వారికి ఎదురుచూపులు తప్పడం లేదు. మండలంలో కొత్తగా రేషన్ కార్డుల కోసం పదిహేను వందల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు పొందేందుకు దోహదపడే రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను చేపట్టి, వాటికి అర్హులుగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మహాత్మ గాంధీ జీవన విధానం ప్రతీ ఒక్కరికి ఆదర్శం

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త2** మహాత్మ గాంధీ జీవన విధానం ప్రతీ ఒక్కరికి ఆదర్శమని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్‌తో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ తన జీవితంలో జరిగిన అనుభవాలను తెలపుతూ సత్య శోధన, మై ఎక్సిపిరిమెంట్ విత్ ట్రూత్ అనే ఆటో బయోగ్రఫీ పుస్తకాన్ని రచించారని, జీవితాంతం సత్యం, అహింస మార్గంలో గాంధీ గడిపారని అన్నారు. పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జీవన విధానం ప్రతీ ఒక్కరికి ఆదర్శమని, సత్యం, అహింస అనే ఆయుధాలతో గాంధీ జీవితంలో అనేక విజయాలు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జిల్లా అధికారి జె.రంగారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, డిపిఓ చంద్రమౌళి, డిఈఓ డి.మాధవి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

**ఘనంగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల**

# జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నమస్కరించి నివాళులు అర్పించారు. వారి జీవిత చరిత్రలపై పలు విద్యార్థులు ప్రసంగించగా వారికి బహుమతులను ప్రధానం చేశారు. శాంతియుత మార్గంలో భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయులను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ సిబ్బంది సరితా రెడ్డి, రజమల్లయ్య, గౌతమి, లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కత్తి శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ పర్షురాములు, శ్రీకాంత్, దినేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్‌బి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని గాంధీ రోడ్‌లో గల గాంధీ విగ్రహం వద్ద ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి, పూలమాలవేసి పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు. చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఏఐఎఫ్‌బి అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమం శాంతిపూర్వకంగా నడిపించి ప్రపంచానికి ఆదర్శవంతులై మహాత్మాగా, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఖ్యాతి గడించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయకుమార్, చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, జిల్లా నాయకులు సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను ప్రజలు నమ్మొద్దు

**-ఎమ్మెల్యే రసమయి, సుడా చైర్మన్ జివిఆర్**

మానకొండూర్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ దొంగహామీలను ప్రజలు నమ్మొద్దని రాష్ట్ర సాంస్కృతిక సారధి, చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం, మహిళసంఘ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్, ఇరిగేషన్‌షెడ్, అలాగే పచ్చునూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్, పద్మశాలిసంఘం, గౌడసంఘం, రజకసంఘం శంకుస్థాపన ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ రామకృష్ణారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి మహిళలు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ బతుకమ్మ, బోనాలు, కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 50ఏళ్ల కాంగ్రెస్ పాలనలో పల్లె అభివృద్ధికోసం ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో పల్లెలను ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు గడపగడప పేరుతో పల్లెల్లో తిరుగుతూ వారు చెప్పే హామీలకు ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధికోసం ఏనాడు పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మహిళల కోసం ప్రతిపల్లెలో మహిళ సంఘ భవనాల నిర్మాణం చేపట్టామన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏం అభివృద్ధి జరిగిందో అలాగే బిఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధిపై ప్రజలు చర్చించుకోవాలని అభివృద్ధి చేసే పార్టీకే మరోసారి మద్దతు తెలపాలన్నారు. రాష్ట్ర సంక్షేమం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. నియోజకవర్గ ప్రజలు మరొక్కసారి అవకాశమిచ్చి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మానకొండూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధిలో తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మహిళలతో ప్రజలతో ముచ్చటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య



పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్‌లు రుద్రవరం లక్ష్మీసాయికుమార్, వసంతవీరయ్య, ఎంపీటీసీలు రుద్రరం పద్మాప్రభాకర్, రోడ్డ పృథ్వీరాజ్, ఊటూర్ సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నూతి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పార్నంది కిషన్, ఉపసర్పంచ్ ననుమాల రవీందర్, దాసరి వేణుగోపాల్, గుర్రం కిరణ్, వెల్ది గంగారం, సిరిశెట్టి రాజేందర్, రాపాక రాజేశ్వర్, ఇంచార్జ్ ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, డాక్టర్ బియబాని, కార్యదర్శి సంపత్, మండల బిఆర్ఎస్ నాయకులు ఐకెపి ఎపిఎం, సీఏలు, వివో అధ్యక్షుడు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత ఆధ్వర్యంలో కౌన్సెలర్లు గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, కౌన్సెలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాకంటే ఎక్కువ అభివృద్ధి చేస్తే మళ్ళీ మిమ్మల్ని ఓట్లు అడగను....!!!

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

మల్యాల, ప్రభాత వార్త:

నియోజకవర్గం అభివృద్ధికి గతంలో ఎమ్మెల్యేల కంటే తాను ఎంతో అభివృద్ధి చేశానని, తన కంటే ఎక్కువ ఎవరైనా అభివృద్ధి చేస్తే మళ్ళీ మిమ్మల్ని ఓట్లు అడగను అని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ సవాల్ చేశారు. సోమవారం మల్యాల మండలం పోతారం, ముత్యంపేట, తక్కలపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 1800 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని, గతంలో స్థానికేతరులైన ఎమ్మెల్యేల వల్ల అభివృద్ధి చేయలేక పోయారని, రెండవసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహమ్మరి కరోనా మూలంగా ప్రపంచం ఉంటుందో ఊడుతుందోనన్న సమయంలో రెండేళ్ళు వెనుకబడి తదుపరి ఆర్థిక మాధ్యమం వంటి సమస్యలను అధికమించి నియోజకవర్గ అభివృద్ధికి అందుబాటులో ఉండి తాను ఎంతో కృషి చేశానని, వారు ఎన్నికల ముందు వచ్చి పత్తా లేకుంటే పోయే వారని తాను మాత్రం చొప్పదండి బూరుగుపల్లిలోనే ప్రజల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటున్నానన్నారు. హనుమాన్ల గుడి లేని ఊరు ఉండదు.... ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు అని ఆయన అన్నారు. కొండగట్టు అంజన్న ఆలయం ప్రపంచంలోనే అతిపెద్ద దేవాలయంగా తీర్చిదిద్దబోతున్నామని, ఎన్నికలప్పుడు అంజన్న గుడికి వచ్చి ముడుపు కట్టి వెళ్ళిపోయే ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత కనిపించకుండా పోయారని, తాను ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడిలా పనిచేస్తున్నామని, పోతారం గ్రామానికి ఐదు కోట్ల పైగానే అభివృద్ధి చేశానని, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాత్రం ఒక రూపాయి నిధులు తేలేదని ఆయన విమర్శించారు. జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, పోతారం సర్పంచ్ రాసమల్ల హరీష్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, సాగరరావు, మధుసూదన్ రావు, ముత్యంపేట, తక్కలపల్లి సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, ఎడుపల్లి అశోక్, గడ్డం మల్లారెడ్డి, కుమారస్వామి, పొన్నం మల్లేశం, కొండగట్టు ధర్మకర్త జున్ను సురేందర్, నర్సయ్య, నాయకులు కోటేశ్వర్ రావు, అజారుద్దీన్, రియాజ్ పాల్గొన్నారు.

## తెల్ల దొరలను తరిమికొట్టిన మహానీయుడు మహాత్మ గాంధీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సత్యం, అహింసతో తెల్ల దొరలను తరిమికొట్టిన మహానీయుడు జాతిపిత మహాత్మ గాంధీ అని పలువురు వక్తలు అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో మహాత్మ గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరిగాయి. కాలనీలోని టిబిజికెఎస్ ఆర్జీ 2 కార్యాలయంలో ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాఇ అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్, జాడి వెంకటేష్, అనిల్ రెడ్డి, సంపత్ రెడ్డి, శంకర్, లక్కం నాగేష్, అంబి రాకేష్, శేఖర్, రవి నాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులున్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎంఎస్ ప్లాంట్ ఎజిఎం నూక రమేష్, సంఘం ముఖ్య సలహాదారుడు అల్లెంకి లచ్చయ్య హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంఘం అధ్యక్షులు అనంతుల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్లెపాటి సత్యనారాయణ, జ్ఞానేశ్వర్ గుప్త, చిట్టుమల్ల సదానందం, జయరాజ్, రవీందర్, రమేష్, పైడ సతీష్, రాచర్ల సత్యనారాయణ, కోలేటి సంపత్, అశోక్, సాంబమూర్తి, కృష్ణమూర్తి, ఆరుగొండ నాగరాజు తదితరులున్నారు.

## తెల్ల దొరలను తరిమికొట్టిన మహానీయుడు మహాత్మ గాంధీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సత్యం, అహింసతో తెల్ల దొరలను తరిమికొట్టిన మహానీయుడు జాతిపిత మహాత్మ గాంధీ అని పలువురు వక్తలు అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో మహాత్మ గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరిగాయి. కాలనీలోని టిబిజికెఎస్ ఆర్జీ 2 కార్యాలయంలో ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాఇ అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్, జాడి వెంకటేష్, అనిల్ రెడ్డి, సంపత్ రెడ్డి, శంకర్, లక్కం నాగేష్, అంబి రాకేష్, శేఖర్, రవి నాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## స్వాతంత్ర్య సమరయోధుడుమృతి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలోని భోగంపాడు గ్రామానికి చెందిన డీలర్ సత్యనారాయణరెడ్డి తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు జిల్లేల వీరారెడ్డి సోమవారం ఉదయం మరణించడం జరిగింది. ఎంతో మృధు స్వభావి, గ్రామస్థులందరికి ఎంతో ప్రీతి పాత్రుడైన వీరారెడ్డి మరణాన్ని గ్రామ ప్రజలు జీర్ణించుకోలేక దుఃఖ సాగరంలో మునిగిపోయారు. విషయం తెలుసుకొన్న రాజకీయ నాయకులు అతని మరణం తీరని లోటని అతని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## విగ్రహంను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీరాజం**

పెగడపల్లి - ప్రభాతవార్త :

అంబేద్కర్ విగ్రహలను అవమానపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మద్దిమడ్ల గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేశారన్నారు. అట్టి దుండుగులను గుర్తించి చట్టపరమై చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

సారంగాపూర్,ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన బోనగని రవిగౌడ్ తాటిచెట్టు మీద నుండి ప్రమాదవశాత్తు కాలుజారీ క్రింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. తోటి గీత కార్మికులు గమనించి వెనువెంటనే జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

## ప్రజలను మభ్యపెట్టేందుకు పసుపుబోర్డు ప్రకటన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

ఎన్నికల్లో గెలువడం కోసం ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రధానమంత్రి మోదీ పసుపుబోర్డు ప్రకటన చేశారని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అరవింద్ ఎన్నికల ముందు నేనొక రైతు బిడ్డగా పసుపు బోర్డు తీసుకొస్తానని, లేని పక్షంలో నేను గెలిచినా రాజీనామా చేసి రైతులతో పోరాటం చేస్తానని అటు రైతులను ఇటు ప్రజలను మాటలతో నమ్మించారన్నారు. ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడం సరికాదని, ప్రకటనపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే పసుపుబోర్డు ఏర్పాటు చేయాలని హితవు పలికారు.

## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 3.0

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

స్థానిక సెక్టార్ 3 డిస్పెన్సరీలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 3.0 కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ హాజరై ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో 01 అక్టోబర్ నుంచి 31 వరకు పని స్థలాలలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు, కాలనీల సుందరీకరణ మొదలైన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని జిఎం తెలిపారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకొని జాతిపిత స్ఫూర్తితో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 3.0ను విజయవంతం చేసి, ఆర్జీ 2 ఏరియాను ముందు వరుసలో నిలపాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం స్పోర్ట్స్ సుజన మెహ్రా, ఓసిపి 3 స్పోర్ట్స్ డిజిఎం హరినారాయణ, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ప్యారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తమ ధ్యేయం

**కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

**పెన్షన్ కార్డుల అందజేత**

కోరుట్ల, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని కోరుట్ల ఎమెృల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని 1,2,3,4,9,10,11,12,13,14,15,16,17,18, 26,27,29,30వార్డులోని పెన్షన్ లబ్దిదారులకు ఉదయం పీబీ గార్డెన్స్‌లో, మధ్యాహ్నంలో కావేరి గార్డెన్స్‌లో పెన్షన్ కార్డులు పంపిణీ చేశారు. కోరుట్ల నియోజకవర్గం పెన్షన్ పంపిణీలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పెన్షన్‌లు అందిస్తున్నామన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దామన్నారు. కుల, మత, వర్గ విబేధాలు లేకుండా కోరుట్ల నియోజకవర్గంలో అందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందించబడుతున్నాయన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను 4సార్లు ఎమెృల్యేగా గెలుపించారని, తాను ఈ ఎన్నికల్లో తన కొడుకు సంజయ్ కుమార్‌ను పోటీలో నిలబెడుతున్నానని, అత్యధిక మెజార్టీతో గెలుపించాలని కోరారు. సంజయ్ కరోనా కష్టకాలంలో కరోన వచ్చిన ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి దైర్యం కల్పించారని, ఆక్సిజన్ సిలెండర్, విద్యార్థులకు వ్యాక్సినేషన్, ఉచిత అంబులెన్స్ వంటి ఎన్నో అందజేశారన్నారు. దేశంలో సంక్షేమానికి మారుపేరుగా తెలంగాణ రాష్ట్ర నిలుస్తుందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఐటీ రంగంలో నేడు దేశంలో తెలంగాణ సుస్థిరమైన స్థానాన్ని సంపాధించుకుందన్నారు. కేసీఆర్ అధికారంలోకి వస్తేనే ఇప్పుడు అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ముందుకు సాగుతాయని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలుపించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెల్లి లావణ్యారాజేష్, ఆయా వార్డుల కౌన్సిలర్లు సుల్తానా బేగంబాబా, బట్టు రాధిక, బలిజ పద్మరాజరెడ్డి, గుండోజి శ్రీనివాస్, బద్ది మురళి, సంగ మాలతిలింగం, ఎంబేరి నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# దశాబ్ధాల కల నెరవేరింది

కోరుట్ల, ప్రభాతవార్త



నిజామాబాద్ పార్లమెంట్ రైతాంగ దశాబ్దాల కల నెరవేరిందని కోరుట్ల నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, జెఎన్.సునీతా వెంకట్‌లు అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ కృషితోనే పసుపుబోర్డు సాధ్యమైం దన్నారు. ఎన్నికల సమయంలో పసుపు బోర్డు తీసుకువస్తామని మాట ఇచ్చిన ఎంపీ అరవింద్ కొంత ఆలస్యమైనా ఆ మాటను నిలబెట్టుకున్నారన్నారు. ఒక ఎంపీ ఇచ్చిన వాగ్ధానాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నెరవేర్చడం అనేది కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. బీజేపీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ముందుకు సాగుతుందని, పసుపుబోర్డు ప్రకటనతో ఈ ప్రాంత రైతులంతా బీజేపీ వెంట నిలుస్తారన్నారు. స్థానిక ఎమెృల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తాను గెలిచిన వంద రోజుల్లోనే షుగర్ ఫ్యాక్టరీ తెరుపించి, నడుపుతామని, లేకుంటే ఉరి వేసుకుంటానన్నారన్నారు. ఇచ్చిన హామిని నెరవేర్చని ఎమెృల్యే ఉరి వేసుకోం కాదు రైతాంగానికి క్షమాపణలు చెప్పాలన్నారు. బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వానికి షుగర్ ఫ్యాక్టరీ తమకు అప్పగిస్తే నడిప్తామని తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుతా వ్వనికి, స్థానిక ఎమెృల్యేకు ఓటు తప్పా ఇచ్చిన మాటను నెరవేర్చే దమ్ము లేదన్నారు. ఆశావర్కర్లు, అంగన్‌వాడీలను, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యూలర్ చేస్తామని తెలిపారని, ఇచ్చిన మాటను మరువడంతో ధర్నా, రాస్తారోకోలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎన్నికల సమయంలో సంఘాలకు నిధులు కేటాయిస్తున్నామని ప్రొసిడింగ్ పంచడం పరిపాటిగా మారిందని, తీరా గెలిచాకా పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంభారి ప్రభాకర్, పార్లమెంట్ కన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా కార్యదర్శి యాదగిరి బాబు, పట్టణ, మండలాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, పంచిరి విజయ్, కౌన్సిలర్ మాడవేని నరేష్, బీజేవైయం అధ్యక్షుడు కలాల సాయిచంద్, కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్‌లతో పాటూ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... నేటి యువత గాంధీజీ మార్గంలో నడవాల్సిన అవసరం ఎంతైన ఉందని పేర్కొన్నారు. శాంతి, అహింస మార్గాలే విజయానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహర్, గండి నారాయణ, పల్లి గంగాధర్, చెలుకల తిరుపతి, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, గంధం మనోజ్, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి, అక్కినపల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ళ వెంకటేష్, కట్కూరి దాసు, అట్టపల్లి మల్లేశం, ద్వావల దిలీప్, లవుడ్యా జలంధర్, ఆకుల మనిసాయి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలతో ముందుకు వెళ్ళాలి

**-రామగిరి లో ఘనంగా గాంధీ జయంతీ వేడుకలు**

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలో 154వ గాంధీ జయంతీ వేడుకలు ఆయా గ్రామాల్లో మరియు రాజకీయ పార్టీలు,ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బేగంపేట కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో ప్రధాన చౌరస్తా వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గాందీ సేవలను కొనియాడుతూ వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలునిచ్చారు.అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కల్వల శంకర్,బానాల సత్యనారాయణ,సందెల కుమార్,తీగల రాయమల్లు,కెక్కర్ల శ్రీనివాస్,బర్పటి రాజేశం,సదానందం,మాతంగి కుమార్,సమ్మయ్య,రాజమల్లు,సారయ్య యూత్ నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## జాతిపిత మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మ గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ అన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను పట్టణంలోని ముత్యాల వాడలో గల మహాత్మగాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మహాత్మ గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని, శాంతి మార్గంలో దేశంలోని ప్రజలు యువత నగవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘన నివాళులర్పించారు. నియోజకవర్గ కేంద్రంలో జువ్వాడి భవన్‌లో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు నయీం, పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్‌రెడ్డి, మ్యాకల నర్సయ్య, వెంకట్, సత్యనారాయణ, అజయ్, నజ్జు, బజ్జార్, శశి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



స్వచ్ఛతాహి సేవ -ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో అక్టోబర్ 1 ఉదయం 10నుండి ఒంటి గంట వరకు పరిశుభ్రత కోసం శ్రమదానం చేద్దాం కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా, ఆఫీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన కార్యదర్శి అమలను సన్మానించిన సర్పంచ్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లొంక కేసారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తు ఇటీవలే రెగ్యులర్ పంచా యతీ కార్యదర్శిగా పదోన్నతి పొందిన జంజర్ల అమల ను స్థానిక సర్పంచ్ ఎండి.మంజూర్ ఆద్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒజ్జ ఓదెలు,వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఓటు వేయండి.. ఐదేళ్లు సేవకుడిగా సేవలందిస్తా

- కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం
- కార్యకర్తలు గ్యారంటీ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్,ప్రభాతవార్త :



ఒక్క ఓటు వేయండి,ఐదేళ్లు సేవకుడిగా సేవలందిస్తానని మాజీ మంత్రి,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో సోమవారం దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పెంబట్ల గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని, కాంగ్రెస్ వస్తే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.ఉచిత విద్యుత్ తెరపైకి తెచ్చింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు.సిఎం కెసిఆర్ కమీషన్ల కక్కుర్తితో రూ.50 వేల కోట్లు భారం ప్రజలపై మోపుతున్నారని అన్నారు. తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో సిఎం కెసిఆర్ విఫలమయ్యారని,వరి ధాన్యంలో తూకం వేస్తూ,రైస్ మిల్లర్లు దోపిడిచేస్తే రైతులను కాపాడకుండా ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని,కాంగ్రెస్‌పాలనలో ఏక మొత్తంగా రుణమాఫీ చేసినామని,ప్రోత్సాహకంగా రూ.5 వేలు అందించామని గుర్తు చేశారు.రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని,కాంగ్రెస్ 6 గ్యారంటీలు గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని,బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం,కొండ్ర రాంచంద్రారెడ్డి,జెడ్పిటిసి పాత పద్మరమేష్,ఎంపిపి మసర్తి రమేష్,మాజీ జెడ్పి టిసి సభ్యురాలు బుక్య సరళ,బీర్‌పూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుభాష్,సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రావు,జితేంధర్‌రెడ్డి,ఆకుల రాజిరెడ్డి, పూర్ణ చందర్‌రెడ్డి,ఇబ్రహీం,సమల్ల గంగాధర్,కొల మనీష్‌కుమార్,బొడ్డుపల్లి రాజన్న, బాదినేని లక్ష్మినా రాయణ, రంజిత్ కుమార్, ముద్దం చిరంజీవి,కొసవేని రాజేంధర్, రవి,లక్ష్మణ్ రావు,నారబోయిన గంగాధర్,సత్య నారాయణ రెడ్డి,అంజిరెడ్డి,కొక్కు గంగారాం పాల్గొన్నారు.

# బదిలీలు పదోన్నతుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలి

**-టిఎస్ యుటిఎఫ్ డిమాండ్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




బదిలీలు పదోన్నతుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించి పదోన్నతులు బదిలీల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్‌సుందర్,అంబటి భూమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు.జివో నెంబర్ 15 ద్వారా స్కూల్ అసిస్టెంట్స్ గా అప్‌గ్రేడ్ చేసిన 10479 బాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయులు పోస్టులకు హైకోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత షెడ్యూల్ లోనే ప్రమోషన్లు కల్పించాలని,అప్డేట్ అయిన పోస్టుల్లో పదోన్నతి రాకుండా మిగిలిపోయిన భాషాపండితులకు,వ్యాయామ ఉపాధ్యాయులకు సమాన సంఖ్యలో ఎస్జీటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజస్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా అప్‌గ్రేడ్ చేసి సవరించిన సర్వీసు నిబంధనల జివోలు నెం.2,3ల ప్రకారం భాషాపండితులకు జివో నెం.9,10ల ప్రకారం పిఈటిలకు పదోన్నతులు కల్పించాలని టిఎస్‌యూటిఎఫ్ ప్రతిపాదిస్తున్నది.సర్వీసు నిబంధనలు రూపొందించకుండా భాషాపండితులకు న్యాయం జరుగదని ఆనాడు టిఎస్ యూటిఎఫ్ చేసిన సూచనను ప్రభుత్వం పెడచెవిన పెట్టి కొందరి తాత్కాలిక ప్రయోజనాల కోసం ముందుచూపు లేకుండా హడావుడిగా 2017లో ఒకసారి,2019లో మరోసారి అప్‌గ్రేడ్ చేసిన ఫలితంగా ఏర్పడిన న్యాయవివాదం పరిష్కారం కావటానికి ఆరేళ్ల పట్టింది.అర్హత కలిగిన ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారు.పై కోర్టుకు వెళ్లి ఇంకా ఈ వివాదాన్ని కొనసాగించటం కంటే ప్రభుత్వమే చొరవ తీసుకొని మరికొన్ని పోస్టులను అప్‌గ్రేడ్ చేయటం ద్వారా పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నదని అన్నారు.

## గొల్లపల్లి పట్టణ ముదిరాజ్ సంఘం ఏకగ్రీవం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సోమవారం ముదిరాజ్ కులస్తులు ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో గొల్లపల్లి పట్టణ నూతన ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణ అధ్యక్షులుగా ఐతరవేని మల్లయ్య,ఉపఅధ్యక్షులుగా కోమల్ల గంగాధర్,ప్రధాన కార్యదర్శిగా బోయపోతు శేఖర్,కోశాధికారిగా ఐతరవేని ఆశయ్య,ప్రధాన సలహాదారుగా బొండ్ల లచ్చయ్య,కోమల్ల చంద్రయ్య,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల్ల జలేంధర్, జగిత్యాల జిల్లా యూత్ ఉపాధ్యాక్షులు బొండ్ల నాగరాజు,పెద్దమ్మ దేవాలయ కార్యవర్గ సభ్యులు భాషవేణి శేఖర్,బొండ్ల రాజశేఖర్,ఐతరవేని మధు,కోమల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్యులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయ పూజారి నంబి వేణుగోపాల చార్య తమ్ముడు పార్థసారధి (విజ్జన్న) గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట నాయకులు టివి సూర్యం,సమిండ్ల శ్రీనివాస్,శ్రీరామ్ భిక్షపతి,తాజోద్దిన్,తదితరులు ఉన్నారు.

## మంత్రి కెటిఆర్ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కెటిఆర్ జగిత్యాల పర్యటన నేపథ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్న సందర్భంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో ధర్నా

ధర్మపురి,ప్రభాతవార్త :

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ ధర్మపురి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు సోమవారం ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్లకార్డులతో తాహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.జర్నలిస్టులపై వివిధ ప్రాంతాల్లో తరచూ దాడులు జరుగుతున్నాయని,జర్నలిస్టుల రక్షణకోసం చర్యలు తీసుకోవాలని కోరారు.అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులుక రైల్వే పాస్ వర్తింపజేయాలని డిమాండ్‌చేశారు.వివిధ నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారని,జగిత్యాల,ధర్మపురిలో మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని,జగిత్యాల జిల్లాలో జర్నలిస్టులపై వివక్ష ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు జె.సురేంధర్ కుమార్,మధు,మహాదేవ శర్మ,బొడ్డు కిషన్,సీనియర్ పాత్రికేయుల సంగనభట్ల రామకృష్ణయ్య, మురళి,శ్రీరాములు, అశోక్,వరప్రసాద్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఘనంగా మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలో టియుడబ్ల్యూజెఐయు యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మహాత్మాగాంధీ,మాజీ ప్రధానమంత్రి భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అట్లాగే మాజీ ప్రధానమంత్రి భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి దేశానికి చేసిన గొప్ప విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూఐజెయు యూనియన్ మండల అధ్యక్షులు మందల గోపాల్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పార్లపెల్లి జలేంధర్,ఉపాధ్యాక్షులు కొండూరి సురేష్,కోశాధికారి కంచర్ల గంగాచారి,పాత్రికేయులు యూనియన్ సభ్యులు ఉడ్నాల గంగ మల్లయ్య,గడ్డం తిరుపతిరెడ్డి,ఆకుల వెంకటేష్,సురకంటి ముత్యంరెడ్డి,కొత్తూరి పవన్,తదితరులు పాల్గొన్నారు.

## మరువలేని మహాత్ముడు లాల్ బహుదూర్ శాస్త్రి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాస్త్రి సాహసోపేతమైన త్యాగం అసంఖ్యాక ప్రజలలో దేశభక్తిని రగిల్చిందని,ప్రతి భారతీయుడి హృదయంలో ఆయన నివసిస్తున్నారని అన్నారు.ప్రధానమంత్రి సరళతను గుర్తు చేసుకుంటూ,లాల్ బహుదూర్ శాస్త్రి భారతదేశాన్ని విజయవంతంగా మార్చిన జై జవాన్ జై కిసాన్ వంటి నినాదాలు ఇచ్చిన కారణంగా దేశం పట్ల ప్రభావవంతమైన సిద్ధాంతాలను అనుసరించడంలో ఎల్లప్పుడూ ప్రసిద్ధిచెందారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా ఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు,వేముల దేవరాజం,మహేష్,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,కస్తూరి లక్ష్మరెడ్డి,మడిషెట్టి మల్లేశం,వనమాల సత్యనారాయణ,బసెట్టి దుబ్బరాజం,ఎడమల వెంకట్‌రెడ్డి,సిరిపురం గంగారాం,గధను భూమయ్య,చిత్నేని పురుషోత్తం రావు,ఎండి శేమియుద్దిన్,టునికి అంజన్న,సంపత్‌రావు,కొత్తకొండ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి గ్రామంలో వివేకానంద విగ్రహం వద్ద ఎస్ఆర్ సర్కిల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ అధ్యక్షులు రాయించు సదాశివ్,అక్కెనపెల్లి రవికిరణ్,రావికంటి సతీష్,గంప సతీష్,మెడికల్ రమేష్,ముత్యం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వీట్,పండ్లు పంచారు.

# బ్లాక్ మార్కెట్‌గా మారిన టిఎస్పీఎస్సీ

**-మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి మెంబర్ కొమిరెడ్డి జ్యోతక్క**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
కెసిఆర్ కుటుంబ సంస్థగా మారిపోయిందని మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి మెంబర్ కొమిరెడ్డి జ్యోతక్క ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ నుండి మెట్‌పల్లి పట్టణంలోని స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. తెలంగాణాలో ప్రశ్న పత్రాల లీకేజీ టీఎస్పీఎస్సీ కేర్ ఆఫ్ సింబల్‌గా మారిపోయిందని బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రస్తుతం నిరుద్యోగుల భవిష్యత్ దారి తెన్ను తెలియని ఆగాధంలోకి నెట్టివేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ విద్యార్థుల ఆత్మ బలిదానాలతో తెలంగాణ వచ్చిందో ఆదే విద్యార్థులు నేడు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను రద్దు చేయాలని రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేయల్సి రావడం దురదృష్టకరమని తెలిపారు. ఇంత జరిగాక టిఎస్పిఎస్సి చైర్మెన్, బోర్డు సభ్యులు పదవులలో కొనసాగే నైతిక అర్హత లేదని, ఇప్పటికైనా జరిగిన దానికి బాధ్యత వహించి స్వచ్ఛందంగా వైదోలగాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే కొత్త బోర్డు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# మీడియా రక్షణ చట్టం అమలు చేయాలి

**-సీనియర్ జడ్జిలతో ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలి**

**-టియూడబ్ల్యుజె ఐజెయు డిమాండ్**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
ప్రస్తుతం దేశంలో మీడియా రంగం ప్రమాదంలో ఉందని మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆగసురేష్, ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్‌లు తెలిపారు. సోమవారం మీడియా రక్షణ చట్టం అమలు చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో టియూడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కమిటి సూచనల మేరకు మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించి అంబేద్కర్ పార్క్ వరకు ర్యాలీగా వెళ్ళి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సమాచార విస్ఫోటనం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో మీడియా రంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేకపోతే ప్రజాస్వామ్యమే కుప్పకూలే ప్రమాదముందన్నారు. మీడియాకు రక్షణ చట్టం, కమీషన్ ఏర్పాటుకు ఇదే సరైన సమయమని నిజాన్ని నిర్భయంగా బయట పెట్టేందుకు జర్నలిస్టుల పాత్ర విస్మరించరాదని కాగా కొందరు జర్నలిస్టులపై దాడులు, హత్యలు, అరెస్ట్‌లు, మాఫియా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత కూడా మీడియా అణిచివేత పరంపర కొనసాగుతుందన్నారు. మిగతా రంగాలకు ఉన్నరక్షణ మీడియా రంగంకు లేకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారపార్టీ నాయకులు మీడియాను అణిచివేయాలని చూస్తున్నారాని నిజాలను నిర్భయంగా వ్రాస్తే దాడులు చేస్తున్నారాని మీడియా రక్షణకు సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయవాదులు, జడ్జిలతో ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఆజీమ్, సభ్యులు జంగం విజయ్, తరి రాజశేఖర్, ఓంకార్ శ్రీనివాస్, మాదస్తు రాజేష్, శ్రీనివాస్, ఎస్‌కె సాజిద్, ముత్యాల రమేష్, ఆఫ్రోజ్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రిజర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
ప్రముఖ వ్యాపారవేత్త మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ముద్దం ప్రసాద్‌గౌడ్ కొన్ని సం.లుగా మెట్‌పల్లిలో స్థిరపడి అక్కడే ఉంటూ మల్లాపూర్ మండల కేంద్రంపై గల మామకారంతో ఆయన అన్నలు ముద్దం శ్రీనివాస్‌గౌడ్, సూర్య ప్రకాష్‌గౌడ్‌ల జ్ఞాపకార్థం రెండు బాడీ ఫ్రిజర్లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అందజేసిన రెండు బాడీ ఫ్రిజర్‌లను సోమవారం రాఘవపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు ప్రారంభించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లాపూర్ లయన్స్‌క్లబ్ వారు ఇప్పటికి మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన 1400 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఇంతటి మహాకార్యం లయన్స్‌క్లబ్ చేపడుతున్న తరుణంలో వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే వారి అన్నల జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్లు అందజేసిన ముద్దం ప్రసాద్‌గౌడ్‌ను అభినందించారు. క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ మాట్లాడుతూ రెండు బాడీ ఫ్రిజర్లను రెండు నెలల్లో అందజేసినందుకు ప్రసాద్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెట్పీటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, క్లబ్ రీజినల్ సెక్రటరి రుద్ర రాంప్రసాద్, జైపాల్‌రెడ్డి, ముత్యాల రమేష్, తోట రాజరెడ్డి, కాటిపెల్లి ఆదిరెడ్డి, దేవమల్లయ్య, ప్రకాష్‌గౌడ్, పెరుమాండ్ల రాజేందర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆధికారులు, నాయకులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానికి మోడీ పాలాభిషేకం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**
ప్రధాని మోడీ తెలంగాణాలో పసుపు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం పట్ల పట్టణ శివారులోని పసుపుతోటల్లో ప్రధాని మోడీ ఫోటో, ఎంపి అర్వింద్ ఫోటోకు రైతులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ పసుపు రైతుల కళ నెరవేర్చిన ప్రధానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని పసుపు పండించే ప్రతి రైతు ఆనందంతో ఉన్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపు రైతు ఉద్యమ నాయకుడు మామిడి నారాయణరెడ్డి, పన్నాల తిరుపతిరెడ్డి, గురుజుల రాజరెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బద్దం గంగారెడ్డి, తుల రాజేంధర్, కోల నారాయణ, మల్లయ్య, నర్సా రెడ్డి, సదాశివ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సుజిత్‌రావు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం మడలంలోని వేములకుర్తి గ్రామంలో సర్పంచ్ కుటుంబాన్ని సోమవారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు సోమవారం పరామర్శించారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం సర్పంచ్ నవ్యశ్రీ అత్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నం సత్యం తల్లి మల్లమ్మ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కొడిమ్యాల నిఖిల్, కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

## ప్రధానికి మోడీ పాలాభిషేకం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**
ప్రధాని మోడీ తెలంగాణాలో పసుపు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం పట్ల పట్టణ శివారులోని పసుపుతోటల్లో ప్రధాని మోడీ ఫోటో, ఎంపి అర్వింద్ ఫోటోకు రైతులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ పసుపు రైతుల కళ నెరవేర్చిన ప్రధానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని పసుపు పండించే ప్రతి రైతు ఆనందంతో ఉన్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపు రైతు ఉద్యమ నాయకుడు మామిడి నారాయణరెడ్డి, పన్నాల తిరుపతిరెడ్డి, గురుజుల రాజరెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బద్దం గంగారెడ్డి, తుల రాజేంధర్, కోల నారాయణ, మల్లయ్య, నర్సా రెడ్డి, సదాశివ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సుజిత్‌రావు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం మడలంలోని వేములకుర్తి గ్రామంలో సర్పంచ్ కుటుంబాన్ని సోమవారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు సోమవారం పరామర్శించారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం సర్పంచ్ నవ్యశ్రీ అత్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నం సత్యం తల్లి మల్లమ్మ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కొడిమ్యాల నిఖిల్, కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

మెట్‌పల్లి వార్త



## ఎంపిపి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**-వికలాంగులకు వీల్ చేర్స్ అందజేత**

**రుద్రంగి, ప్రభాత వార్త:**



రుద్రంగి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి గంగం స్వరూప మహేష్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ... గాంధీజీ స్పూర్తితోనే సిఎం కేసీఆర్ తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య సాధనలో మహాత్ముడి కృషి మరవలేనిదని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ రాష్ట్రంలో నేడు సిఎం కేసీఆర్ నాయకత్వంలో సాకారం అవుతుందని స్పష్టం చేశారు. జయంతి సందర్భంగా ఇద్దరు వికలాంగులకు వీల్ చేయిర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మార్కెట్ వైస్ చైర్మన్ కంటే రెడ్డి, ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, కో ఆప్షన్ జమిలా భేగం, ఎంపిటిసి మంచె రాజేశం, మార్కెట్ డైరెక్టర్ తలారి నర్సయ్య, శ్యామ్ సుందర్, నాయకులు దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, పూదరి శ్రీనివాస్, అంబటి గంగాధర్, కోడిగంటి శ్యామ్, గొల్లెం నర్సింగ్, నగులపల్లి రవీందర్, దాసరి గంగరాజం, పోగుల నర్సయ్య, దయ్యాల నారాయణ, పెద్దులు, మ్యాకాల రాజేందర్, సతీష్, అచ్యుత్, రాములు, నర్సయ్య, బండారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



ఈనెల అక్టోబర్ 06,07,08 లలో తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫోటో ఎక్స్పోకు సంబంధించిన పోస్టర్స్‌న మెట్‌పల్లి మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ ఎక్స్పో ద్వారా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్‌లకు మెలుకువలు, అధునాతన ఆవిష్కరణలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండల యూనియన్ అధ్యక్షుడు పెరంబూదూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజరావు గంగరాజం, ఉపాధ్యక్షుడు పిట్ల రాంప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు జోగ జ్ఞానేశ్వర్, సభ్యులు ముదారం శ్రీనివాస్, సంతోష్, అరుణ్, అనిల్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు..

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
మహాత్మగాంధీ జయంతి సందర్భంగా సోమవారం తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలోని గాంధీవిగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కని శ్రీవాణి రవిందర్,ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,గూడా కమలాకర్ పాల్గొన్నారు.

# మీరు ఆదరించండి... మీకు అండగా ఉంటా

**- ఇంటింటి ప్రచారంలో విజ్ఞన్న**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల ప్రజాలారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించండి.... మీకు నేను అండగా ఉంటానని టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో సోమవారం రైల్వే స్టేషన్ నుండి హోర్టిజన్ కాలనీ వరకు మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విజయ రమణ రావు మాట్లాడుతూ.... ఓదెలలో గడపగడపకు నేటికి 6వ రోజు ఇంటిటి ప్రచారాన్ని నిర్వహించామని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, 500 రూపాయలకే వంట గ్యాస్ రైతులకు పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ జరగలేదని, మాయ మాటలతో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వారన్నారు. ఓదెల గ్రామంలో 6వ రోజు పాదయాత్ర చేస్తుంటే అనేక సమస్యలు ప్రజలు మాకు వివరించారని తెలిపారు. ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలో పేద ప్రజలకు చేసింది ఏమి లేదని అని మండిపడ్డారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. హోర్టిజన్ కాలనీ లోని హనుమాన్ దేవాలయానికి నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత మీరు ఊహించలేనంత సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బోడకుంటి శంకర్, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ అంబాల కొమురయ్య, గోపతి సదానందం, బోడకుంట రాజయ్య, తీర్థాల వీరన్న, నాగపురి రవి, బోయ సంతోష్, అప్పని కుమారస్వామి, ఇందుర్తి శ్రీనివాస్, గడిగొప్పుల సంతోష్, రాపల్లి రాజయ్య, మార్కా సతీష్, సింగిల్ విండో డైరెక్టర్స్ చింతం కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు చొప్పరి రాజయ్య, ఇరవేణి శంకర్, ఆళ్ళ సుమన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి, రెడ్డి రజనీకాంత్, కంకణాల భాస్కర్ రెడ్డి, క్యాతం వెంకన్న, బుద్దే రవి, నరేష్, గోర్ల శ్రీనివాస్, రాచర్ల రాకేష్, తాళ్ళపల్లి సునీల్, పుప్పాల శంకర్, గోసిక రాజేశం, నిమ్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సరిగొమ్ముల పావని అధ్యక్షతన ఘనంగా జరిపారు. ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో గాంధీజీ ఆశయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిదురాల నగేష్ గుప్తా ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 154వ జయంతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాంతి అహింసా సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన మన జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎంపిపి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టి అహింసా వాదంతో ఏదైనా సాధించవచ్చని నిరూపించారన్నారు. మనందరం గాంధేయ మార్గాన్ని ఎంచుకొని గాంధీజీ చూపించిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో శంకర్, ఎంపిటీసీలు ఎక్కటి సంజీవరెడ్డి, గ్రామ సర్పంచ్ బూస ఆది లక్ష్మీ, కోఆప్షన్ లాల్ మహమ్మద్, వార్డు మెంబర్లు చిదురాల నగేష్ గుప్తా, రంగారెడ్డి, రమేష్,



శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బీరయ్య, చంద్రశేఖర్, దంసాని కుమార్, రణధీర్, హరీష్‌లతో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

కమలాపూర్, ప్రభాత వార్త:



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సర్పంచ్ అంకతి సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మి రవీందర్, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి గ్రామ పంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా సర్పంచ్ సాంబయ్య మాట్లాడుతూ.... గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతి ఒక్కరు మహత్ముడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని మామిడాలపల్లి, చల్లూరు, కొండపాక, కనపర్తి గ్రామాల్లో స్వర్గీయ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చల్లూరు, మామిడాలపల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, కొండపాకలో ఉప సర్పంచ్ రామగుండం రాజ్ కుమార్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగ నిరతిని కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌లు, ఎంపిడివో కార్యాయలంలో సిబ్బంది గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## బ్లడ్ డోనేషన్ క్యాంప్‌లో పాల్గొన్న మండల నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

రామగుండం కమీషనరేట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన బ్లడ్ డోనేషన్ క్యాంప్‌లో మంథని, ముత్తారం మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రక్తదానం చేశారు. అనంతరం పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. పాల్గొన్న వారిలో కమాన్‌పూర్ ఎఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పప్పు చంద్రమౌళి, బిసి సెల్ అధ్యక్షుడు చల్లా సమ్మయ్య, బిఆర్ఎస్ యూత్ నాయకులు దుబాసి లెనిన్, భూపల్లి అజిత్, సంగెం వంశీ తదితరులున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## మీడియా రక్షణ చట్టాన్ని...మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

**-టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః




నిజాన్ని నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టులపై దేశ వ్యాప్తంగా దాడులకు హత్యలకు ఆరెస్టులకు,మాఫియా బెదిరింపులకు గురవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మీడియా చట్టాన్ని రుపొందించి వెంటనే అమలు చేయాలని టియుడబ్ల్యూజేఐయు రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు దండి సంతోష్ డిమాండ్ చేశారు.జర్నలిస్టు సందర్భంగా సోమవారం గాంధిచౌక్‌లో గాంధి జయంతి సందర్భంగా గాంధి విగ్రహాన్నికి అధ్యక్షుడు సంతోష్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం జర్నలిస్టుడే సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని టియూడబ్ల్యూజేఐజే జిల్లా యూనియన్ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో రిటైర్డ్ చిప్ జస్టిస్ ఆధ్వర్యలో జిల్లా స్థాయిలో రిటైర్డ్ జిల్లా జడ్జి ఆధ్వర్యంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు.గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికి రైల్వే పాసులను పునరుద్దరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాంబోజి ముత్యం, కోశాధికారి గంగు సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు చిటికెన జగదీష్, అర్గనైజింగ్ సెక్రటరిలు శ్రీనివాస్, రమేష్, రవికుమార్, గణేష్, సీనియర్ నాయకులు తవుటు నారాయణ, కాయితి బాలు, అల్లే రమేష్, రామ్, బాలు,కోక్కుల భాస్కర్,బైరి మధుసుదన్, జాన దయనంద్, శ్రీనివాస్, సంతోష్, వేణు, దోంతుల రాజేశం, రమణయ్య, మెగనాథ్ రెడ్డి,రాజేందర్, ప్రసాద్,సిద్దుల మురళి, అమర్ తదితరలు పాల్గొన్నారు.

## బెటాలియంలో గాంధీ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



సిరిసిల్ల మున్సిపల్ పరిధి లోని సర్ధాపూర్ 17వ బెటాలియం మహాత్మ గాంధి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం గాంధిజయంతి సందర్భంగా బెటాలియంలో గాంధి జయంతి చిత్రప టానికి కమాండెంట్ శ్రీనివాస్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధిజి సౌత్ ఆఫ్రికాలో జాతి వివక్ష భారత దేశంలో సహాయ నిరాకరణ దండియాత్ర ఖిలాపత్, ఉప్పు సత్యగ్రహం లాంటి ఎన్నో ఉద్యమాలను చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పార్ధసారధి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి దేవాలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



సంకష్టహర చతుర్థి పర్వదినం సంద ర్భంగా, ధర్మపురి శ్రీ రామలిం గేశ్వర స్వామి దేవాల యం అనుబంధ ఆలయ మైన గణపతి ఆల యంలో సోమవారం అర్చకులు,వేద పండి తులు అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో హారతి, మంత్రపుష్పం, గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించు కున్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లది మాచ్ ఫిక్సింగ్ రాజకీయం

- సింగరేణికి 29వేల కోట్ల బకాయిలపై కెసిఆర్ స్పష్టత ఇవ్వాలి
- కార్మిక సంఘం ఎన్నికలు ఆపేందుకు సుప్రీం కోర్టుకు వెళ్లాల్సిన అవసరం ఉందా
- రాజకీయంగా ఆత్మహత్యకు బిఆర్ఎస్ సిద్ధమవుతుంది
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిలది మాచ్ ఫిక్సింగ్ రాజకీయంలా కనిపిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబ శివ రావు అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. కమ్యూనిస్టులతో సక్యత లేని కారణంగానే బిఆర్ఎస్ పార్టీ బిజెపికి దక్కరయ్యిందని రాష్ట్ర రాజకీయ వాదులందరూ భావిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ రకంగానే రాజకీయాలలో హత్యలు ఉండవని, ఆత్మహత్యలకే బిఆర్ఎస్ సిద్ధమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. విభజన చట్టం అమలులోని ప్రధాన అంశాలైన కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ లాంటి ప్రముఖ పరిశ్రమలను విడిచి పెట్టి నరేంద్ర మోడీ నిజామబాద్ పాలమూర్ జిల్లాకు వచ్చి, వక్ఫ్ బోర్డు ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇదంతా రాజకీయంగా ఉనికిని కోల్పోతున్న భాజాపా తన ఉనికిని కాపాడుకునేందుకు ఇలాంటి హామీలు ఇస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. నరేంద్ర మోడీ, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఒక నాణెనికి రెండు వైపుల్లా పని చేస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. నరేంద్ర మోడీ రాష్ట్రానికి వస్తే నిజంగానే బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా వ్యతిరేకమైతే ఆ పార్టీ నాయకులు ఆందోళన చేయకూడదని, వారి కార్యక్రమాలను అడ్డుకోకూడదని, బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయాల్సి ఉంటుందని, అలాగే బిఆర్ఎస్ కార్యక్రమాలకు బిజెపి అడ్డుపడుతుందని, బిఆర్ఎస్ నాయకుల పర్యటనలకు బిజెపి నాయకులను అరెస్ట్ చేయాల్సి ఉంటుందని అన్నారు. వీరిదంతా మాచ్ ఫిక్స్ రాజకీయాలు కనుక వారిని వారు అరెస్ట్ చేసుకోరని, ఇక్కడ అర్ధమవుతుందని, కమ్యూనిస్ట్ నాయకులు, విప్లవకారులు ఆందోళన చేస్తారని ముందస్తు అరెస్ట్ చేస్తున్నారని, వారిలో వారికి అవగాహన ఉన్న కారణంగా ఈ అరెస్టులు జరగవని ఆయన ఉదహరించారు. నరేంద్ర మోడీ జాతీయ స్థాయి పరిశ్రమలను అమ్మకానికి పెడుతున్నాడని, నరేంద్ర మోడీ విధానాలను వ్యతిరేకించిన కెసిఆర్ ఏనాడూ ఆ వ్యతిరేక పోరాటాలు చేయలేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా కూడా వీరిద్దరిది రాజకీయ అవగాహనతోనే బిఆర్ఎస్, బిజెపి కొనసాగుతుందని, ప్రజలను మభ్య పెడుతున్నారని ఆయన ఆరోపించారు.

**సింగరేణికి 29వేల కోట్ల బకాయిలపై కెసిఆర్ స్పష్టత ఇవ్వాలి...** సింగరేణి సంస్థ ఆధీనంలో ఉన్న బొగ్గు కొనుగోలు చేసిన జెన్‌కో సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన బకాయిలు, సింగరేణి సంస్థ ఆధీనంలో ఉన్న విద్యుత్ ఉత్పాదకతను వాడుకున్న డబ్బులును 12 వేలు ప్లస్ 17వేలు, ఈ రెండు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం 29వేల కోట్లు చెల్లించాల్సి ఉందని సాంబ శివ రావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ బకాయిలపై ఒక స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సింగరేణి సంస్థకు సంబంధించిన నిధుల బడ్జెట్‌ను వాడుకోలేదని, ఈయన ఎందుకు వాడాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని ఆయన తెలిపారు. రేపు సింగరేణి సంస్థలో ఎన్నికలు జరిగితే ఎఐటియుసి తప్పకుండా గెలుస్తుందని, ఎఐటియుసి గెలిచిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని బకాయిల గురించి నిలదీస్తుందని, ఆ బాధతోనే గత మూడు నాలుగు సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో ఎన్నికలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని, ఇందుకు బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా ఉన్నందున వారిని ఆధీనంలో ఉంచుకొని ఈ చర్యలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న సింగరేణి సంస్థ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను ఆపడం కోసం యాజమాన్యం ద్వారా సుప్రీం కోర్టుకు పోవాల్సిన గత్యంతర పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడ్డాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాల పరిమితి ముగిసిన కార్మిక సంఘంను వెంటనే రద్దుచేసి, వెంటనే కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సింగరేణి యాజమాన్యం పెడ చెవిన పెడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో సింగరేణి యాజమాన్యం సుప్రీం కోర్టులో ఎన్నికలు ఆపేందుకు పోతుందని ఆయన ఆరోపించారు. ఎన్నికలు ఎందుకు ఆపాల్సి వస్తుందని కోర్టు చివాట్లు పెట్టిన సరైన వివరణ లేక ఈ చర్యలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్, నాయకులు ముస్కె సమ్మయ్య, ఎం.వెంకటస్వామి, మడ్డి ఎల్లయ్య, ఎల్.ప్రకాష్ తదితరులున్నారు.

## యువకులకు మెరుగైన క్రీడాసౌకర్యాలు కల్పిస్తాం

- ప్రతి మండలంలో మినిస్టేడియాలు ఏర్పాటు - ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గంలోని యువకులకు మరింత మెరుగైన క్రీడా సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా ప్రతి మండలంలో మిని స్టేడియాలను ఏర్పాటు చేస్తామని ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ. 10లక్షలతో నిర్మించే వాకింగ్ ట్రాక్‌కు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలోని యువకులు,ప్రజలు వాకింగ్ చేయటానికి సరైన సౌకర్యం లేకపోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తీసుకరావటంతో ఏసిడిపి నిధులు రూ.10లక్షలతో నిర్మించటానికి తాము నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. మంథని ప్రధాన స్టేడియం నిర్మాణానికి రాష్ట్ర క్రీడాశాఖ మంత్రికి పలుమార్లు విజ్ఞప్తి చేయటం జరిగిందన్నారు. అన్ని మండల కేంద్రాల్లో మినిస్టేడియాలను ఏర్పాటుకు కృషిచేయటం జరుగుతుందన్నారు. మంథనిలో ఏర్పాటు చేసే వాకింగ్ ట్రాక్‌ను పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మంథని ప్రాంతానికి చెందిన యువకులకు మరిన్ని క్రీడాసౌకర్యాలను కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్‌చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, ఆజీంఖాన్, మంథని సత్యం, వేల్పుల పోచం, భండారి ప్రసాద్,పర్శవేన మోహన్, జమీల్ అహ్మద్, ఖాజామోయినోద్దీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీల భర్తీలేమితో సేవలు జాప్యం

- ధరణి సంబంధిత రైతు భూసమస్యల పరిష్కారానికి దిక్కేలేదు
- పట్టించుకునే వారు ఎవరు ? ప్రజల గోడు, బాధ వినే వారు కరువు ?
- అధికారులను బదిలీ చేయించడంలో పత్ర్యేక దృష్టి పెడుతున్నారు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** అధికారి తమ మాట వినడం లేదు, తన పని చేయడం లేదు, వెంటనే బదిలీ చేయించి తమకు అనుకూలమైన అధికారిని తేవాలి అని ఉన్నత అదిష్టానానికి మొర పెట్టుకొని అడ్మినిస్ట్రేషన్‌ను గందరగోళానికి గురి చేస్తూ, ఉన్న అధికారులను సైతం సమర్ధవంతంగా పనిచేయనివ్వకుండా అడ్డుపడుతున్నారని సదరు శాఖల అధికారులు చెప్పకనే చెబుతున్నారు. నచ్చని అధికారులను బదిలీ చేయించడంలో ఉన్న శ్రద్ధ వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న అధికారులు, ఉద్యోగులను భర్తీ చేయించ లేకపోవడం, ఇక ఏండ్ల పాటు బదిలీ లేకుండా ఉన్న ఉద్యోగులను బదిలీ చేయించకపోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టలేకపోతున్నారనే మాట వాస్తవం. ఇక తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీల భర్తీ లేమితో సేవలు మృగ్యం అవుతున్నాయని, ధరణీ సంబంధిత రైతు భూసమస్యల పరిష్కారానికి ఏండ్ల పాటు ఎదిరి చూడాల్సి వస్తుందని, మిస్సింగ్ ఎక్స్‌టెంట్ కలెక్టర్ లాగిన్‌లో, ల్యాండ్ మిస్సింగ్ కోసం పెట్టుకున్న ధరఖాస్తులకు మోక్షమే లేదని, అసలు భూసమస్యల పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చే సమయం, తీరిక కూడా తమకు ఉండటం లేదని సంబంధిత శాఖ అధికారులు చెప్పే సమాధానం. గత కొన్ని రోజుల నుండి తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నో సీట్లు ఖాళీగా దర్శనం ఇస్తున్నాయని, గత రెండు నెలల కిందట బదిలీ కాబడిన డిప్యుటీ తహశీల్దార్ తిరిగి భర్తీ కాకపోవడం, టైపిస్టు లేకపోవడం, గిర్దావార్-01 (డిప్యుటేషన్‌పై వెళ్ళడం), సీనియర్ సహాయకులు (లీవ్‌లో వెళ్ళడం), జూనియర్ అసిస్టెంట్, వాచ్‌మెన్ ఖాళీగా ఉండగా వీఆర్‌ఏలు ఇతర శాఖలకు బదిలీ కావడం వంటి సమస్యలు తహశీల్దార్ కార్యాలయంలో సేవలు మృగ్యం కావడానికి కారణం అవుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత తరుణంలో కొంత మంది అధికారులపై శాఖపర పనుల ఒత్తిడి కూడా పెడుతున్నారని సమాచారం. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఉద్యోగులపై దాడులు, భయభ్రాంతులకు గురిచేసే సంఘటనలు ఎదురవడం వెరసి అధికారులు భయపడి లీవ్‌లో వెళ్ళడం వంటి సమస్యలతో వివిధ శాఖల అడ్మినిస్ట్రేషన్ మరింత బలహీన పడటానికి కారణ భూతమవుతున్నాయి.

## పాడిని గెలిపించండి.. హుజురాబాద్‌కు ఫలితాన్ని మేము ఇస్తాం.. కేటిఆర్, హరీష్‌రావుల హామీ

- మున్సిపాలిటీగా.. కమలాపూర్, కొత్త మండలాలుగా ఉప్పల్, శనిగరం, చల్లూర్, వావిలాల
- హైద్రాబాద్‌కు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ పాత జిల్లా పరిధిలో అభివృద్ధికి ఆదర్శంగా హుజురాబాద్ నియోజకవర్గం నిలవాలి. హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించి తీసుకురండి. రెండు రోజుల్లో మీ నియోజకవర్గ అభివృద్ధికి మేము కట్టుబడి ఉంటాం. మీరు డిమాండ్ చేస్తున్న కమలాపూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మారుస్తాం.. కొత్త మండలాలుగా ఉప్పల్, శనిగరం, వావిలాల మేజర్ గ్రామపంచాయితీలను మండలాలుగా చేస్తామని ఐటి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్), ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావులు హుజురాబాద్ నియోజకవర్గం నేతలకు విప్ కౌశిక్‌రెడ్డి సమక్షంలో హామీ ఇచ్చారు. కౌశిక్‌రెడ్డికి ఒక్కొక్క గ్రామానికి వెయ్యి నుండి 1500 ఓట్లు మెజార్టీ తీసుకురావాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. మీ డిమాండ్లను నెరవేర్చే బాధ్యత మేము తీసుకుంటున్నాం, మీకు అండగా ఉన్నాం అంటూ ఇరువురు నేతలు భరోసా ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 2018 సాధారణ, అసెంబ్లీ ఎన్నికల నుండి వావిలాల, శనిగరం మేజర్ గ్రామపంచాయితీలను మండలాలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ ఆ రోజుల్లో ఉండేది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఉప్పల్, చల్లూర్ గ్రామాలను సైతం మండలాలుగా చేయాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హుజురాబాద్ ఉప ఎన్నిక 2021 అక్టోబర్‌లో ముగిసిన తర్వాత 2004 నుండి బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న హుజురాబాద్ స్థానం ఈటల రాజేందర్ బిజెపిలోకి వెళ్లడంతో బిఆర్ఎస్‌కు చేజారిపోయింది. ఆనాటి నుండి ఒక్క మాటలో చెప్పాలంటే ఆరుమాసాల కిందట వరకు కూడా అభివృద్ధిలో నియోజకవర్గం ఎలాంటి పనులు లేకుండా దూరంగా ఉండిపోయింది. విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఇచ్చిన తర్వాత ఐదు మండలాల పరిధిలో ఎదో ఒక రూపంలో అభివృద్ధి పనులకు కదలికలు మొదలయ్యాయి. నిన్న, మొన్నటి వరకు కొంత స్థబ్దంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ కొన్ని మండలాల నేతలు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకు జోష్ పెరుగుతుండడంతో అంత ఒకతాటి పైకి వచ్చారు. ఈ నేపథ్యంలో వావిలాల, చల్లూర్, శనిగరం, ఉప్పల్, కమలాపూర్ ప్రాంతాల నాయకులు ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డితో మున్సిపాలిటీ, కొత్త మండలాల ఏర్పాటు, గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయింపులు, ఒప్పందాలు, హామీలు తీసుకోవడంతో పార్టీ శ్రేణులు ముందు వరుసలో కదం తొక్కుతున్నారు. సోమవారం రాత్రి కేటిఆర్, హరీష్‌రావులు హుజురాబాద్ నియోజకవర్గంలో హామీల వర్షం కురిపించడంతో బిఆర్ఎస్ నేతలు ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. కొద్ది రోజుల క్రితం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ప్రత్యేకంగా కేటాయించిన 100కోట్ల నిధులను విప్ కౌశిక్‌రెడ్డి ఆయా మండలాల పరిధిలో ప్రజలకు అత్యవసరంగా అవసరమున్న డ్రైనేజీలు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్‌లు, అంగన్వాడీ సెంటర్లు, ఆలయాల నిర్మాణం, కుల సంఘాల భవనాల నిర్మాణం, కాజువే నిర్మాణాల కోసం, శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేపట్టారు. హుజురాబాద్‌లో జరుగుతున్న పార్టీ అభివృద్ధి పనులపై పార్టీ అధిష్టానానికి సంపూర్ణ సమాచారం ఉందని, హుజురాబాద్‌ను సిద్దపేట, సిరిసిల్ల మాదిరిగా తీర్చిదిద్దుతామని కేటిఆర్, హరీష్‌రావులు భరోసా ఇవ్వడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరిగింది. పాడి కౌశిక్‌రెడ్డి వెంట హైద్రాబాద్‌కు తరలివెళ్లిన బిఆర్ఎస్ నేతల్లో మాజీ జెడ్పిటిసి నవీన్, తక్కల్లపల్లి సత్యానారయణరావు, దేవేందర్‌రావు, నాయినేని తిరుపతిరావు, స్వర్గం రవి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీల అధ్యక్షులు పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ ప్రభాతవార్త:** శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చుని జాతిపిత మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మహాత్మ గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని కార్ఖనాగడ్డ, కోతి రాంపూర్, వద్దగల గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శాంతియుత, అహింస మార్గంలో దేశానికి స్వతంత్ర సమపార్జన చేసిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని, వారు చూపిన మార్గంను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా పరిషత్‌న చైర్పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, ప్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, కార్పొరేటర్లు నక్క పద్మకృష్ణ, ఎడ్ల అశోక్, వి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలతో బాధపడే మహిళలకు సఖి కేంద్రం అండగా నిలుస్తుంది

- రూ.65.19 లక్షలతో నిర్మించిన సఖీ శాశ్వత భవనం ప్రారంభం
- రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఇంటా, బయట వేధింపులు, లైంగిక దాడులు, సామాజిక సమస్యలతో బాధపడే, హింసలకు గురయ్యే మహిళలకు అండగా నిలుస్తూ కావల్సిన న్యాయ సహాయాన్ని అందించడానికి జిల్లా కేంద్రంలో సఖీ శాశ్వత భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సప్తగిరికాలనీలో రూ.65.19లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సఖి వన్ స్టాప్ భవనాన్ని జిల్లా కలెక్టర్, నగర మేయర్ ఇతర అధికారులతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళ సంరక్షణ ధ్యేయంగా సఖి వన్ స్టాప్ సెంటర్లు(ఒఎస్‌సీలు) చేయడం జరిగిందన్నారు. స్త్రీలు ప్రధానంగా ఎదుర్కొనే వేధింపులు, గృహహింస, వరకట్న సమస్యలు, అక్రమ రవాణా వంటి సమస్యల పరిష్కరించేందుకు సఖి కేంద్రం కృషి చేస్తుందన్నారు. హింసకు గురైన మహిళలకు, వయస్సు, తరగతి, కులం, విద్యా స్థితి, వైవాహిక స్థితితో సంబంధం లేకుండా శారీరక, లైంగిక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక వేధింపులను ఎదుర్కొంటున్న స్త్రీలను మద్దతు, పరిష్కారాలు సఖి వన్ స్టాప్ సెంటర్‌లో అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, మేయర్ వై.సునీల్‌రావు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ అనుమల్ల శోభారాణి, సిడబ్ల్యూసి చైర్మన్ ధనలక్ష్మిన కార్పొరేటర్లు దిండిగాల మహేష్, వంచే మాధవి, గుగ్గిళ్ళ జయశ్రీ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘునందన్ రావు, డిడబ్ల్యూఓ సరస్వతి, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, సిడిపిఓలు సబిత, కవితా, కస్తూరి, ఉమా, సఖి సపోర్టివ్ ఏజెన్సీ కొండవీటి సత్యవతి, సఖి నిర్వాహకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భక్తితోనే మనిషి సన్మార్గంలో ప్రయాణం

మొదటి పేజీ తరువాయి..



కరీంనగర్ డ్యామ్ పరిసర ప్రాంతాల్లో ఇస్కాన్ ఆలయ నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని మంత్రి గంగుల సోమవారం పరిశీలించారు. ఆలయ నిర్మాణం ఎక్కడ జరుగుతుంది. మిగత ఏమేమి కట్టడాలు వస్తాయంటూ ఆరా తీశారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నేటి తరంలో అధ్యాత్మికత కొవడిందని, భక్తిని పెంపొందించేదుకు ఓ వైపు టిటిడి ఆలయం, మరోవైపు ఇస్కాన్ ఆయలాన్ని నిర్మిస్తున్నామన్నారు. మానవ జన్మ ఎత్తినందుకు మాధవ సేవ చేసుకునేందుకు నగరంలో టిటిడి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయం, ఇస్కాన్ ఆధ్వర్యంలో కృష్ణుడి ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇస్కాన్ ఆలయం నిర్మాణం కోసం 3 ఎకరాల స్థలంతో పాటు, 20 కోట్లు కెటాయించామన్నారు. త్వరలోనే ఆలయ నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పూర్తి చేసి, ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ విషయం ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు ఈనెల 7వ తేదీన సాయంత్రం 4 గంటలకు 10వేల మందితో భారీ శోభయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమయ్యే ఈ శోభయాత్రలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతామన్నారు. కృష్ణ భగవానుడే స్వయంగా కరీంనగర్‌కు వస్తున్నందున కరీంనగర్ వాసులు 10 వేల మందికి తగ్గకుండా తరలిరావాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ ప్రజలను చల్లగా చూడాలని కృష్ణ భగవానున్ని ప్రార్థిస్తున్నానన్న మంత్రి గంగుల ఇస్కాన్ టెంపుల్‌కు మానేరు రివర్ ఫ్రంట్ ప్రధాన ఆకర్షణగా నిలువనుందన్నారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన కేటాయింపు జీవో కాపీలను ఆయల నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## భగవతిలో గాంధీ జయంతి వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అక్టోబర్ 2 గాంధీ జయంతిని, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని వేడుకలను భగవతి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణారావు, పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి మహాత్మా గాంధీజి, లాల్ బహదూర్ శాస్త్రి ఫోటోలను పులమాలలతో అలంకరించి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులు గాంధీ జీవితానికి సంబంధించిన విశేష ఘట్టాలను వివరించగా, రఘుపతి రాఘవ రాజారాం అంటూ విద్యార్థులు తమ నృత్యంతో గాంధీ జీవితాన్ని ఆవిష్కరిం పజేశారు. అనంతరం ఉపాధ్యాయులు గాంధీ జీవిత విశేషాలను చాలా చక్కగా వివరించారు.



## జాతీయ ఉద్యమంలో
## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లది కీలకపాత్ర

- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రజా ఉద్యమాలు, స్వాతంత్ర జాతీయ ఉద్యమంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి కీలకపాత్ర పోషించారని కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు కొనియాడారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ స్వాతంత్ర్య సమరయోధుడి గానే కాకుండా జాతిపిత గా పరిగణించబడ్డారన్నారు.



## కరీంనగర్ వార్త

### అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో గాంధీ సద్భావన ర్యాలీ

- డాక్టర్ వి.నరేందర్ రెడ్డికి గాంధీ సేవా పురస్కార్-2023



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ పాత్ర చాలా విప్లవమైందని, ఎన్నోదేశాలకు ఆదర్శంగా నిలిచారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసినటువంటి జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు వారు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మ గాంధీజి అనుసరించిన మార్గం చాలా గొప్పదని, నిర్దేశించిన సూత్రాలు అభివృద్ధికి మార్గదర్శకాలని చెప్పారు. గాంధీజీ యొక్క ఔన్నత్యాన్ని తెలియజేయడానికై, వారి గొప్పతనాన్ని విస్తృతంగా ప్రచారం చేయడానికై నగరంలో గాంధీ సద్భావన ర్యాలీ పేరుతో భారీ ఊరేగింపును నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీలో సుమారు 150 మంది విద్యార్థులు గాంధీ వేషధారనలో విచ్చేసి చెప్పారు. ఈ ఊరేగింపులో భాగంగా నినాదాలు చేసి ఘన నివాళి అర్పించారు. జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన పలు ప్రతిభా పాటన పోటీలలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. గత 34 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తునందుకు గాను, సంచలనాత్మక ఫలితాలను సాధిస్తున్నందుకు గాను గాంధీ క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు 2023 సంవత్సరంకు గాను ప్రతిష్టాత్మక గాంధీ సేవ పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగిందని తెలపుతూ, శాంతికి నిర్వచనమైన గాంధీజి మార్గదర్శకాలను, విలువలను అమలుపరుస్తు సమాజానికి సేవ చేయడం చాలా గొప్ప విషయమని, మన దేశానికి ప్రతీకగా నిల్చిన మహాత్మాగాంధీ స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులకు కూడా గాంధీ సూత్రాలను బోధిస్తున్నామని తెలుపుతూ వీటిని దృష్టిలో పెట్టుకొని అవార్డును ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పురస్కారం లభించడం పట్ల అందించిన సహకారానికి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు పొందడం ద్వారా సామాజిక బాధ్యత రెట్టింపైందని తెలియజేశారు. వారి స్ఫూర్తితో అన్ని రకాలుగా బాధ్యతను నిర్వర్తించడం జరుగుతుందని అన్నారు. నరేందర్ రెడ్డికి అవార్డు రావడం పట్ల పలు విద్యాసంస్థల యజమాన్యాలు, విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్ హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బ్రిటిష్ ద్రాస్య సంకెలాల నుండి భారతదేశానికి విముక్తి కల్పించడానికి గాంధేయ సంకెలాల నుండి భారతదేశానికి విముక్తి కల్పించడానికి గాంధేయ వాదంతో అహింస పద్ధతిలో స్వాతంత్ర్యం తీసుకురావడానికి అందరి సహకారంతో కృషి చేసిన వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, కలువల రాంచందర్, ముస్తాక్ అహ్మద్, మల్యాల సుజిత్‌కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సిరాజు హుస్సేన్, పురం రాజేశం, వంగల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నాకంటే ఎక్కువ అభివృద్ధి చేస్తే మళ్ళీ మిమ్మల్నీ ఓట్లు అడగను....!!!

**- గత ఎమ్మెల్యే కంటే ఎక్కువ అభివృద్ధి చేశా...**

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

మల్యాల, ప్రభాత వార్త:
నియోజకవర్గం అభివృద్ధికి గతంలో ఎమ్మెల్యేల కంటే తాను ఎంతో అభివృద్ధి చేశానని, తన కంటే ఎక్కువ ఎవరైనా అభివృద్ధి చేస్తే మళ్ళీ మిమ్మల్నీ ఓట్లు అడగను అని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ సవాల్ చేశారు. సోమవారం మల్యాల మండలం పోతారం, ముత్యంపేట, తక్కలపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 1800 కోట్లతో నియోజక వర్గంలో అభివృద్ధి చేశానని, గతంలో స్థానికేతరులైన ఎమ్మెల్యేల వల్ల అభివృద్ధి చేయలేక పోయారని, రెండవసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహమ్మరి కరోనా మూలంగా ప్రపంచం ఉంటుందో ఊడుతుందోనన్న సమయంలో రెండేళ్ళు వెనుకబడి తదుపరి ఆర్థిక మాధ్యమం వంటి సమస్యలను అధికమించి నియోజకవర్గ అభివృద్ధికి అందుబాటులో ఉండి తాను ఎంతో కృషి చేశానని, వారు ఎన్నికల ముందు వచ్చి పత్తా లేకుంటే పోయే వారని తాను మాత్రం చొప్పదండి బూరుగుపల్లిలోనే ప్రజల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటున్నానన్నారు. తాను చేసిన అభివృద్ధి గతంలో ఏ ఎమ్మెల్యే, మంత్రి అయినా చేసి ఉంటే తాను మళ్ళీ పోటీ చేయనని ఛాలెంజ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు వల్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, హనుమాన్ల గుడి లేని ఊరు ఉండదు.... ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు అని ఆయన అన్నారు. కొండగట్టు అంజన్న ఆలయం ప్రపంచంలోనే అతిపెద్ద దేవాలయంగా తీర్చిదిద్దబోతున్నామని, ఎన్నికలప్పుడు అంజన్న గుడికి వచ్చి ముడుపు కట్టి వెళ్ళిపోయే ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత కనిపించకుండా పోయారని, తాను ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడిలా పనిచేస్తున్నామని, పోతారం గ్రామానికి ఐదు కోట్ల



పైగానే అభివృద్ధి చేశానని, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాత్రం ఒక రూపాయి నిధులు తేలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, పోతారం సర్పంచ్ రాసమల్ల హరీష్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, సాగరరావు, మధుసూదన్ రావు, ముత్యంపేట, తక్కలపల్లి సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, ఎడుపల్లి అశోక్, గడ్డం మల్లారెడ్డి, కుమారస్వామి, పొన్నం మల్లేశం, కొండగట్టు ధర్మకర్త జున్ను సురేందర్, నర్సయ్య, నాయకులు కోటేశ్వర్ రావు, అజారుద్దీన్, రియాజ్ పాల్గొన్నారు.




## గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ వద్ద గల మహాత్మ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మల్యాల ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్లు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బట్టు విజయ్, తాటిపాముల జగదీశ్వర్, పంచాయతీ ఈవో రవీందర్, వార్డు సభ్యులు బొల్లారం నరేష్, మిట్టపల్లి దశరథం, అట్టపల్లి అన్నపూర్ సాగర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... నేటి యువత గాంధీజీ మార్గంలో నడవాల్సిన అవసరం ఎంతైన ఉందని పేర్కొన్నారు. శాంతి, అహింస మార్గాలే విజయానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహార్, గండి నారాయణ, పల్లి గంగాధర్, చెలుకల తిరుపతి, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, గంధం మనోజ్, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి, అక్కినపల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ళ వెంకటేష్, కట్కూరి దాసు, అట్టపల్లి మల్లేశం, ద్యావల దిలీప్, లవుద్యా జలంధర్, ఆకుల మనిసాయి తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై మంత్రి కెటిఆర్ తన వైఖరిని స్పష్టం చేయాలి

**-టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై ఈనెల 3న జగిత్యాల జిల్లా పర్యటనకు వస్తున్న కెటిఆర్ తన వైఖరిని స్పష్టం చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జగిత్యాల జిల్లాలోని ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమైన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తానని వాగ్దానం చేసిన సిఎం కెసిఆర్ ప్రస్తుతం ఆ ఊసే ఎత్తకుండా తప్పించుకునే ధోరణిని అవలంబిస్తున్నారాని ఆరోపించారు. చెరుకు రైతులు ఎన్ని రకాలుగా ఉద్యమాలను, నిరసనలను తెలుపుతున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమైన విషయమని అధికారంలోకి వచ్చి తొమ్మిదన్నర సం.లు అవుతున్నప్పటికీ ఆ హామీని నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రజాప్యం చేస్తుండడంతో చెరుకు రైతులు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారాని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ప్రస్తుతం చెరుకు పంటను 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న కామారెడ్డి ఫ్యాక్టరీకి తరలించడం ద్వారా రవాణా ఖర్చు భారంగా మారిందని టన్నుకు రూ.800ల రవాణా ఖర్చుల భారం మీద పడుతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారాని చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటికైనా ఈనెల ఈనెల 3న జగిత్యాల జిల్లా పర్యటనకు వస్తున్న కెటిఆర్ తన వైఖరిని స్పష్టం చేయాలని లేకపోతే రాబోయే ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, జిల్లా కాంగ్రెస్ అంది మారుతి, కొమ్ముల సంతోష్‌రెడ్డి, ప్రకాస్,

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న మహబూబాబాద్ ఎంపి కవిత

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని సోమవారం మహబూబాబాద్ మాలోతు ఎంపి కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ ఈవో శ్రీనివాస్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

## మహాత్ముని విగ్రహానికి నివాళులు అర్పించిన విప్ కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),
ప్రభాతవార్త:
భారత జాతిపిత మహాత్మ గాంధీ 154వ జయంతి సందర ్భంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి స్థానిక గాంధీచౌక్‌లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, కమీషనర్ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్నకోటిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్ముడు జాతికి చూపిన అహింస మార్గంలోనే మనమంతా ప్రయాణించాలని, మహాత్ముని ఆశయాలను కొనసాగించాలని ఆయన అన్నారు. శాంతి, అహింస అనే ఆయుధంతో ప్రపంచానికి దిశ, దశ, నిర్దేశం చేసిన మహనీయుడు మహాత్మ గాంధీ అని ఆయన కొనియాడారు.



హుజూరాబాద్‌లో మహాత్ముని విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, కమీషనర్ సమ్మయ్య, హుజూరాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డిలు మహాత్మగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ నేతలు దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, రావికంటి రాజు, భాస్కర్, పొల్సాని మనోహార్ రావు, శ్రీపతి నరేష్‌లతో పాటు వందలాది మంది నేతలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ప్లాస్టిక్ నిషేదం చేపడుతామని ప్రతిజ్ఞ చేసిన సర్పంచ్, నాయకులు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో రుద్రంగి గ్రామసభలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ తర్రె ప్రభలత అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ తర్రె ప్రభలత గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్వచ్ఛతను పాటించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, శ్రమదానం నిర్వహించి పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ప్లాస్టిక్ నిషేదం చేపడుతామని ప్రతిజ్ఞ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాందాస్, నాయకులు తర్రె మనోహార్, మంచె రాజేశం, పిడుగు లచ్చిరెడ్డి, పల్లి గంగాధర్, మాడిశెట్టి అభిలాష్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :
జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ జగిత్యాల పట్టణ పురానిపేట్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



# రామగుండం అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**కెటిఆర్ మాటలు నమ్మకండి... కాంగ్రెస్‌ను గెలిపించండి**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ అభివృద్ధికి ఎన్ని వందల కోట్లు కేటాయించారు... ఏఏ డివిజన్లలో ఎన్ని అభివృద్ధి పనులు చేపట్టారు... ఒకసారి శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. బిఆర్ఎస్ విడుదల చేసిన అభివృద్ధిపై తాము విచారణకు సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడితే వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, ఎక్కడ ఏం అభివృద్ధి చేశాడో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గోదావరిఖనిలో సభ నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ కాంగ్రెస్ నాయకులను బేకారు గాళ్లుగా వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుబట్టారు. కెటిఆర్ సంస్కారంతో మాట్లాడాలని ఆయన సూచించారు. దళితుల పట్ల అవమాన ధోరణితో ఉన్న కెటిఆర్ బిఆర్ఎస్ పార్టీ దళితులను అన్ని రకాలుగా అవమాన పాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. రామగుండం మున్సిపల్ ప్రగతి సభ జరిగితే రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ లాంటి దళిత నాయకులను ఎందుకు మాట్లాడించలేదని ఆయన ఆక్షేపించారు. కెటిరామారావు రామగుండం అభివృద్ధి నిజంగానే శ్రద్ధ ఉంటే రామగుండం నుంచి పోటీ చేయాలని ఆయన సూచించారు. కెటిఆర్‌కు దమ్ముంటే ఏదో మాట్లాడకుండా బి పవర్ హౌస్‌ను ఆధునీకరించాలని ఆయన అన్నారు. ఒక దళిత నాయకున్ని మున్సిపల్ మేయర్‌ను మాట్లాడ నివ్వకుండా వ్యవహరించినందుకు ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని మక్కాన్‌సింగ్ అన్నారు. గ్యారెంటీ, వారెంటీ లేని బిఆర్ఎస్ పార్టీ వందేళ్ల చరిత్ర సత్తా కలిగిన కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ వారెంటీ, గ్యారెంటీ లేదని విమర్శిస్తారా అని ఆయన విమర్శించారు. రామగుండం మున్సిపల్ ఏరియాలో సింగరేణి స్థలాల్లో 17వేల మందికి పట్టాలు పంపిణీ చేసింది కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాదా అని ఆయన ప్రశ్నించారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పట్టా స్థలంలోనే రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇళ్లు నిర్మించుకున్నాడని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకటిస్తే 5వేల మందికి పట్టాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల్లో ఏం చేసింది అని నిలదీసే ముందు వారు ఉండటానికి అన్ని వసతులు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తించాలని తెలిపారు. కెసిఆర్ ఉద్యమం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కెటిఆర్ పెద్ద పెద్ద మాటలు మాట్లడకుండా దమ్ముంటే ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు వాపస్ ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు ఆత్మహత్యలు చేసుకొని అల్లాడుతుంటే ఆ సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మహత్యల కేసులో జైలుకు వెళ్లారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో దుబ్బాక, మునుగోడు, హుజూరాబాద్, నాగార్జున సాగర్ లాంటి ఎన్నికల కంటే అధికంగా రామగుండంలో కోరుకంటి చందర్ హంగామా చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు, నాయకులు పెద్దెల్లి ప్రకాష్, ఎం.రవికుమార్, టి.యుగేందర్ తదితరులున్నారు.

# మహాత్ముడు చూపిన బాటలో ప్రతీ ఒక్కరూ నడవాలి

ముత్తారం, ప్రభాతవార్త.

దేశ స్వాతంత్ర సాధన కోసం జాతిపిత మహాత్మ గాంధీ చూపిన సత్యం, శాంతి, అహింస మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య అన్నారు. మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని ముత్తారం మండల కేంద్రంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమికొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. యావత్ భారతావని ఆయన శాంతియుత పోరాటానికి మద్ధతు పలికిందని తెలిపారు. ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహాత్ముని ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోర్నేని బుచ్చం రావు, బక్కతట్ల కుమార్, చెలుకల జితేందర్, నిమ్మతి ఆశాలు, అల్గం సంపత్, గుడి కొండాల్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోల



విజయ్, ఆకోజు అశోక్, చొప్పరి సదయ్య, చల్ల సదయ్య, బైరి రాజు, మూగ రవీందర్, నెత్తెట్ల కిరణ్, సంగం గట్టయ్య, వీరగోని అనిల్ తదితరులున్నారు.

# అనర్హులకు ఇండ్లు కేటాయింపుపై గ్రామసభ గగ్గోలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లు కేటాయించారని పలువురు లబ్దిదారులు పంచాయతీ పాలకవర్గం తీరుపై గగ్గోలు పెట్టారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం గంభీరావుపేట మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీదర్‌పంతులు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా అర్హులై ఉండి ఇండ్లు రాని పలువురు లబ్దిదారులు పంచాయతీ తీరుపై మండిపడ్డారు. అనర్హులకు ఇండ్లు ఏలా కేటాయిస్తారని నిలదీశారు. అనర్హులకు కేటాయించిన ఇండ్ల జాబితా చదివి వినిపించేందుకు పలువురు లబ్దిదారులు ప్రయత్నించారు. దాదాపు 60కి పైబడి అనర్హులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. ఇండ్ల కేటాయింపులో ఏలాంటి తప్పు చేయలేదని గ్రామ సర్పంచ్ గ్రామసభ ముఖంగా తెలిపినప్పటికి లబ్దిదారులు వినిపించుకోక గగ్గోలు పెట్టారు. తక్షణం ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని పలువురు లబ్దిదారులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# మున్నూరుకాపు సంఘం అబివృద్ధికి కృషిచేస్తా

**-సుడా చైర్మన్ జివిఆర్**

మానకొండూర్, ప్రభాతవార్త :



మున్నూరుకాపు సంఘం అభివృద్ధికోసం తనవంతు కృషిచేస్తానని సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం మొదటి వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జివి.రామకృష్ణారావు పాల్గొన్నారు. ముందుగా కాపు సంఘం అధ్యక్షుడు గోండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు, ఉపసర్పంచ్ గొండ శ్రీకాంత్, మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడు మంద రాజు, బజారు సదయ్య, కమిటీ సభ్యులు గొండ తిరుపతి, మంద ప్రేమ్‌కుమార్, బోయిని అశోక్, గొండ శ్రీనివాస్, కొల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు బీరం మల్లేశం, మున్నూరుకాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రాన్ని తీసుకు రావడంలో కీలక భూమిక పోషించిన పితామహుడు గాంధీ అని కొనియాడారు. ఉప్పుసత్యాగ్రహం లాంటి శాంతియుత పోరాటాలతో విదేశీ పాలన నుంచి దేశానికి విముక్తి కలిగించిన గొప్ప నాయకుడని, హింసకు తావు లేకుండా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిన ఘనత గాంధీ మహాత్ముడిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టే ప్రభాకర్, వేల్పుల దేవస్వామి, కాసారపు శ్రీనివాస్ రెడ్డి, నాగేష్, సంతపూరి బాలు, దారం రామచంద్రం, మహేందర్ రెడ్డి, దెబ్బటి వెంకన్న, బూర్ల మల్లేశం, లింగంపల్లి అజయ్, మెరుపుల రాజేందర్, గుంటుక అనిల్, ఉలిసే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో ఆదివారం రాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ అంజయ్య అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దుమ్మ అంజయ్య మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. దుండగులను వెంటనే గుర్తించి, చట్టపరంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరగోని రమేష్, దుమ్మ రమేష్, తర్రె ఆనంద్, ముదిగంపల్లి రమేష్, గుడిసె రమేష్, చిలుక రమేష్, చిలుక పద్మా రావు, కట్కూరి శంకర్, కొమ్ము చిరంజీవి, రఘుపతి, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి సంధర్భంగా ఎంపీపీ తోట నారాయణ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నిశాళులర్పించారు. మండలంలోని అయాగ్రామాల్లో గాంధీ జయంతిని వేడుకలను నిర్వహించారు.గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్,ఎంపీడీవో శ్రీనివాస్,సర్పంచులు ఎంపీటీసీలు,యువకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తొలి జాబితాలోనే 'మేడిపల్లి సత్యంకు చోటు

**చొప్పదండి ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అదిష్టానం రానున్న అసెంబ్లి ఎన్నికలలో అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియలో మునిగి ఉండగా మరికొద్ది రోజుల్లో కాంగ్రెస్ అదిష్టానం కాంగ్రెస్ పార్టీ శాసన సభ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం కు కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ప్రకటించే తొలి జాబితాలోనే చోటు దక్కేఅవకాశాలు మెండుగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం ఈ మేరకు చొప్పదండి అసెంబ్లి అభ్యర్థిత్వాన్ని ఆశీస్తూ రామడుగు మండలానికి చెందిన పార్లమెంట్ అద్యక్షులు నాగిశేఖర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్యలు చొప్పదండి టికెటును ఆశీస్తూ కాంగ్రెస్ అదిష్టానానికి దర ఖాస్తు చేసుకున్నారు. మేడిపల్లి సత్యం ఉస్మానియా యూనివర్సిటిలో ఎన్ఎస్‌యూఐ అద్యక్షునిగా ఉండి, తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాటం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మేడిపల్లి సత్యం 2014లో తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసి ఓటమి చవిచూడగా 2018లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిని చవిచూశారు. రెండు పర్యాయాలు అయన ఓటమి చెందగా మూడవ సారి సానుభూతి పవనాలు కలిసోస్తాయని గత పది సంవత్సరాల నుండి నియోజక వర్గంలో తిరుగుతూ ప్రజా మన్ననలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అదిష్టానం ప్రకటించే తొలి జాబితాలోనే మేడిపల్లి సత్యంకు చోటు లభించే అవకాశం మెండుగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం.

# వ్యవసాయ కస్టమ్ హైరింగ్ సెంటర్ ప్రారంభం



**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం, జై కిసాన్ ఆద్వర్యంలో వ్యవసాయ కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం భారత ప్రధాన కార్యదర్శి మట్ట రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించడానికి కలుపుతీసే యంత్రాలు స్వదేశి కూరగాయల విత్తనాలు, రుక్మాపూర్ రైతులకు డిటిఎఫ్ జైకిసాన్ ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహాన కల్పించడంతోపాటు వారికి పోషకాలు కలిగిన అహారాన్ని అందించాలనే ఉద్దేశంతో న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్‌కు కావల్సిన విత్తనాలు పంపిణి చేస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ పూర్తిగా రసాయన రహిత వ్యవసాయం చేయుటకు కావల్సిన పనిముట్లను గ్రామ రైతులకు వ్యవసాయ కస్టమ్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి 25 రకాల యంత్ర పనిముట్లు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు విష రసాయనాలు వాడకుండా హైరింగ్ సెంటర్‌లోని అన్ని యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక లింగయ్య, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, ఉపసర్పంచ్ ముద్దసాని చిరంజీవి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసన్నకుమార్, ఉత్తమ రైతులు మల్లికార్జున్ రెడ్డి, సోమ రాజేశ్వర్ రెడ్డి, డిటిఎఫ్ కో ఆర్డినేటర్ గాండ్ల సతీష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభం

**-ప్రారంభించిన మంత్రి గంగుల కమలాకర్, సినీ నటి కృతిశెట్టి**

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:**




కరీంనగర్‌లో ది చెన్నయ్ షాపింగ్ మాల్ దిగ్విజయంగా ప్రారంభమైంది. కరీంనగర్‌లోని మిషన్ హాస్పిటల్ ఎదురుగా నిర్మించిన 18వ చెన్నయ్ షాపింగ్ మాల్‌ను బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ప్రముఖ సిని నటీ కృతిశెట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిని‌నటీ కృతిశెట్టి మాట్లాడుతూ.. చెన్నయ్ షాపింగ్ మాల్ ది బెస్ట్ షాపింగ్ మాల్‌న కరీంనగర్‌లో 18వ షోరం ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందని, కరీంనగర్ సిటీ చాలా అందంగా ఉందని అన్నారు. బంగారం, వెండి అభరణాలను ధరించి చూపరులను కనువిందు చేశారు. ఆమెఎ మాల్‌లోని అన్ని ఫ్లోర్లను కలియ తిరిగుతూ సందడి చేశారు. కరీంనగర్‌కు మొదటి సారిగా కృతిశెట్టి రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున చూడటానికి వచ్చారు. షోరూం పరిసరాలు జనసందోహంతో నిండిపోయింది. జబర్దస్త్ టీం శివారెడ్డి మిమిక్రితో అందరిని నవ్వించారు. ముక్కు అవినాష్, తాగుబోడు రాజమౌళి తదితరులు తమ హాస్య ప్రదర్శనతో అభిమానులను ఆకట్టుకున్నారు. అనంతరం షోరూం నిర్వహకులు మాట్లాడుతూ.. షోరూంను ఉత్తర తెలంగాణకు కేంద్ర స్థానంగా ఉన్న కరీంనగర్‌లో ప్రారంభించడం సంతోషంగా భావిస్తున్నామని తెలిపారు. నిష్టాతులైన డిజైనర్లతో రూపొందించిన అధునాతన డిజైన్లతో కూడిన పట్టు వస్త్రాలను తమ సొంత ముగ్గులపై నిష్టాతుల్కైన చేనేత కార్మికులతో, నిపుణుల పర్యవేక్షణలో వేయిం చడం వల్ల అతితక్కువ వీటిని మా షోరూం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.

## పూసాల సంఘం అధ్యక్షునిగా ముద్రకోల వెంకటేశం

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పూసాల సంఘం అధ్యక్షులుగా మండల పరిదిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన ముద్రకోల వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షునిగా పట్టం రాజు, ప్రధాన కార్యదర్శిగా పసులోటి అజయ్ కుమార్, కోశాధికారిగా ముద్రకోల ప్రభాకర్, కార్యదర్శిగా ముద్రకోల తిరుపతి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్దికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కొలిమికుంట గ్రామానికి చెందిన బిసి సంఘం మండల శాఖ అద్యక్షులు ఆకుల సురేష్ వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## గాందీజి కలలు కన్న రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**చొప్పదండి ప్రభాతవార్త:**

గాందీజీ కళలు కన్న రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. ఆయన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన జీవితం ప్రపంచానికి స్పూర్తిదాయకమని అహింసతో ఎంతటి సమస్యనైన సాదించవచ్చని సూచించిన మహాను బావుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, పట్టణ ఎస్సి సెల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబోజి సునిల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లి వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కనుమల్ల రాజశేఖర్, అకిల్, కళ్యాణపు శ్రీనివాస్, బండారి అనిల్, పాల్గోన్నారు.

## పదొన్నతి పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని పద్మశాలి కుల సంక్షేమ సంఘం అద్యక్షులు దండే రాజయ్య ఆద్వర్యంలో గాందీ జయంతిసందర్భంగా పద్మశాలి సామాజిక వర్గానికి చెంది ప్రభుత్వ ఉద్యోగాలు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన పలువురు ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు డిప్యూటి కలెక్టర్‌గా పదోన్నతి పొందిన బొద్దుల గంగయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతి పొందిన దండే రాజశేఖర్, అనుమండ్ల ప్రభాకర్, పోతు ప్రభాకర్, గొరంటల సుదర్శనంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్‌లు మహేశుని సంధ్య మల్లేశం, దండే జమున క్రిష్ణ, మాజీ ఎంపిటిసి ఎలిగేటి తిరుపతి, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యాక్షులు మండల పవర్‌లూమ్ యాజమాన్యం అద్యక్షులు ఎన్నం మునిందర్, వల్లాల నాగేష్, క్యాతం పురిషోత్తం, దండె లింగయ్య, దూస రాము, దూస లక్ష్మి నర్సయ్య, ఎలిగేటి శ్రీనివాస్, గాజుల రాజ్‌కుమార్, బోగ హరికిషన్, సిరిపురం మల్లేశం, పెంటి భూమన్న, సిరిపురం గంగరాం, చెట్‌పల్లి శ్రీనివాస్, చేనేత కార్మికులు తదితరులు పాల్గోన్నారు.

# చొప్పదండి వార్త



## పోటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

హైదరాబాద్‌లో జరగనున్న ఎక్స్‌పో కరపత్రాన్ని కొడిమ్యాల మండల కేంద్రంలో సోమవారం ఫోటో గ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈనెల 6 నుండి 8 వరకు కెమెరాలు ఎడిటింగ్ ఫోటో గ్రాఫిక్ సంబందించిన అన్ని పరికరాల గురించి అవగాహన కల్పిస్తారని అన్నారు. మండలంలోని ఫోటో వీడియో గ్రాఫర్లు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో వీడియో గ్రాఫర్ల యూనియన్ మండల అధ్యక్షులు పిసరి నాగరాజు, యూనియన్ సభ్యులు కొమురయ్య, గణేష్, శరత్, ప్రదీప్, సాగర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమికుంటలో స్వేచ్ఛతా హీ సేవా

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో మహత్మగాందీ జయంతి సందర్బంగా స్వేచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఎంపిటిసి తోట కోటేష్ ఉపసర్పంచ్ సత్తు తిరుపతిలు పూలమాల వేసి ఘన నివాళులనుఅర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో గ్రామాలన్నీ పచ్చదనంగా పరిశుభ్రంగా ఉన్నాయని అన్నారు. ఈసందర్బంగా గ్రామానికి చెందిన వడ్లూరి కనుకయ్య, వడ్లూరి రాములు లకు బ్యాటరీ సైకిళ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు పర్శరాములు, సత్తు తిరుపతి, నెల్లి శంకరమ్మ, నాయకులు మల్యాల మహేందర్, తోట ప్రభాకర్ రెడ్డి, చొక్కల్ల కనుకయ్య, సిఏలు తాళ్లపల్లి గంగ, మల్యాల సునిత, అంగన్‌వాడి టీచర్‌లు సత్తు మల్లిశ్వరి, మల్యాల లావణ్య, చొక్కల్ల తిరుపతి, చొక్కల్ల అశాలు, చొక్కల్ల కనుకయ్య, సత్తు మోహన్, తోట రాజయ్య, తదితరులు పాల్గోన్నారు.

## నవోదయ వెయిటింగ్ లిస్టు విడుదల

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు నవోదయ విద్యాలయ సమితి వెయిటింగ్ లిస్టును విడుదల చేసిందని ప్రిన్సిపాల్ పి. మంగతాయరు తెలిపారు. ఒపెన్ ఆన్ రిజర్వుడు సీట్లలో ఎఫ్ 3418571, ఎ 3419563, ఒపెన్ బ్యాక్‌వార్డు లో ఎఫ్ 3416787, ఒపెన్ ఎస్‌సిలో సి3418286, రూరల్ ఒపెన్ లో ఎన్3414144, ఎమ్ 3418321, జె 3419532, ఐ 3420862, రూరల్ ఒబిసిలో ఎన్ 3415038, రూరల్ ఎస్‌టిలో ఎల్3419244 హాల్‌టికెట్ల నెంబర్లు గల అభ్యర్థులు ప్రవేశానికి ఎంపికయ్యారని తెలిపారు. అడ్మిషన్ కోసం విద్యాలయంలో నిజ దృవీకరణ పత్రాలతోని సంప్రదించాలని కోరారు.

## ఘనంగా గాందీజి జయంతి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలో జాతిపిత మహత్మగాందీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఆద్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం గాందీజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆద్వర్యంలో గాందీజి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గాందీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, దండె జమున క్రిష్ణ, మేనేజర్ ప్రశాంత్, సామల రాజన్న, కటుకం భూమయ్య, కొల్లూరి ఆనందం, ఆవునూరి సత్యనారాయణ, బొల్లం సాంబమూర్తి, నలుమాచు శివానందం, పెద్ది లక్ష్మికాంతం, నలుమాచు సుధాకర్, కొల్లూరి జితేందర్, పెద్ది గోపికృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

# ప్రపంచ మానవాళికి మహాత్మ గాంధీ ఆదర్శం

### నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

### దమ్మన్నపేటలో గాంధీ విగ్రహం ఆవిష్కరణ

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన జాతిపిత మహాత్మ గాంధీ నేడు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో నూతనంగా నెలకొల్పిన గాంధీ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతియుతంగా, హింసకు తావు లేకుండా నిజాయితీగా పోరాడి గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమంలో విజయం సాధించారని నేడు స్వేచ్ఛా వాతావరణంలో దేశ ప్రజలంతా పండుగ జరుపుకుంటున్నారంటే గాంధీజీ సాధించిన ఘనతేనన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో శాంతియుతంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నట్లు తెలిపారు. ప్రపంచ దేశాలు నేడు గాంధీజిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తున్నాయన్నారు. అగ్రరాజ్యమైన అమెరికాలో 1960 వరకు నల్లజాతీయులు, మహిళలకు ఓటు హక్కులేదని గాంధీజిని స్ఫూర్తిగా తీసుకుని అక్కడ ఓటు హక్కు కల్పించుకున్న ఘనత మన గాంధీజీదేనన్నారు. ప్రతీ ఒక్కరు గాంధీని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి లక్ష్మి, ఎంపీటీసీ కవిత, జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, కమ్మరి రాజారాం, దుంపల చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, సంజీవ్, పాపగారి వెంకటస్వామిగౌడ్, జంగంపల్లి శేఖర్‌గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం...

వేములవాడ, (ప్రభాతవార్త):



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం సోమవారం భక్త జన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని కిటకిటలాడాయి. ముందుగా భక్తుల పవిత్ర ధర్మ గుండం వద్ద పుణ్యస్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో స్వామి వారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది పడెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్న సేవలో చాగండి కోటేశ్వర రావు

వేములవాడ, (ప్రభాతవార్త):



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వర రావు దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు.

## బిజెపి శ్రేణుల సంబురాలు

ముత్తారం, (ప్రభాతవార్త):



ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, ములుగు జిల్లాలో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముత్తారం మండల శాఖ బిజెపి ఆధ్వర్యంలో సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో బిజెపి నాయకులు బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి, సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బిజెపి అధ్యక్షులు పెయ్యల కుమార్, సీనియర్ నాయకులు అమ్ముశ్రీనివాస్, దేవనూరి కొమురయ్య, కెక్కర్ల మహేష్, బొడ్డు సారయ్య, చొప్పరి సమ్మయ్య, వడ్ల మహేందర్, కనువోజుల మల్లయ్య, పిట్టల రాయమల్లు, ఎర్ర నరేష్, తాడూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

ముత్తారం, (ప్రభాతవార్త):



ముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి జక్కుల ముత్తయ్య మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్వాతంత్ర సమరంలో ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకొని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ బైరి వేణు మాధవ్‌తోపాటు మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



భారత జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు సోమవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. జయంతి పురస్కరించుకుని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచానికే గాంధీ ఆదర్శ వ్యక్తని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ జయంతి పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన జయంతి వేడుకలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ముస్తాఫనగర్‌లో గ్రామసభ బహిష్కరణ

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు బహిష్కరించారు. గ్రామ ఉప సర్పంచ్ శివరాత్రి నర్సింలు, కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులు పాలకవర్గాన్ని నిలదీశారు. ఇప్పటివరకు పంచాయతీ పరిధిలో జరిగిన పనులకు రికార్డులు చూపాలని కార్యదర్శిని డిమాండ్ చేశారు. పంచాయతీ నిధులు అవకతవకలు జరిగినట్లు గ్రామస్తులు బాహటంగా ఆరోపించారు. రికార్డులు తమ వద్ద లేవని రికార్డులు సీజ్‌చేసి డీపీఓ వద్ద ఉన్నాయని కార్యదర్శి రాజు వివరించగా, రికార్డులతో వారం రోజుల లోపు గ్రామసభ మళ్లీ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేశారు. గ్రామసభను బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు గగ్గోలు పెట్టడంలో అధికారులతో సంప్రదించి మళ్లీ గ్రామసభ నిర్వహించే తేదిని ప్రకటిస్తామని కార్యదర్శి ఈ సందర్భంగా హామీ ఇవ్వడంలో గ్రామస్తులు శాంతించారు. అప్పటివరకు గ్రామసభను బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు ప్రకటించారు.

## బిజెపి కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

ముత్తారం, (ప్రభాతవార్త):




ముత్తారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మ గాంధీ 154వ జయంతి వేడుకలను, భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారం మండల బిజెపి అధ్యక్షులు పెయ్యల కుమార్ మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమ్ము శ్రీనివాస్, దేవనూరి కొమురయ్య, కెక్కర్ల మహేష్, బొడ్డు సారయ్య, చొప్పరి సమ్మయ్య, వడ్ల మహేందర్, కనువోజుల మల్లయ్య, మల్యాల రాజయ్య, పిట్టల రాయమల్లు, ఎర్ర నరేష్, తాడూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# జర్నలిస్టుల సమస్యల సాదనకోసం గాంధీవిగ్రహాం వద్ద నిరసన

మంథని - ప్రభాతవార్త

జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) ఆద్వర్యంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసనకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం మంథని పట్టణంలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి గాంధీవిగ్రహాం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో మీడియాతో పాటు దానిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక చట్టాన్ని తీసుకరావాలని దేశంలో విభిన్న రంగాలకు చెందిన వారితో మీడియా కమీషన్‌ను ఏర్పాటు చేయాలని అక్రిడేషన్ జర్నలిస్టులకు రైల్వేపాసులను పునరుద్దరించాలని, జర్నలిస్టులందరికి ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదరర్శి కొమురోజు చంద్రమోహన్, జిల్లా కోశాధికారి



పెండ్యాల రాంకుమార్, మంథని ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు మహావాది సతీష్‌కుమార్, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొముురోజు మారుతి, రావుల తిరుమల్, లక్కాకుల నాగరాజు, మాటేటి కుమార్, లింగాల సురేష్, కేసారపు రవి, బండారు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘోర అవమానం

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రామానికి ఘోర అవమానం జరిగింది.సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు విగ్రహం వద్ద మధ్య సేవించి, అంబ్కేదర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ప్రజా సంఘాలు, బహుజనుల నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలో రోడ్డు పై బైఠాయించి, పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలో బలోపేతం అవుతున్న అంబేద్కర్ భావజాలం, బహుజనుల ఐక్యతను కొందరు వ్యక్తులు విచ్చిన్నం చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.మనువాద ముసుగు వేసుకున్న కొందరు దుండగులు చేసినటువంటగి ఇలాంటి చర్యలు వలన బహుజన వాదం మరింతగా బలబడుతుందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కొన్ని వర్గాలకే కాకుండా ప్రతి ఒక్కరికి, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఇలాంటి మహనీయుని విగ్రహాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్‌శాఖ మరిన్ని కట్టుదిట్టమైనా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం




తెలుసుకున్న ఎస్సై అంజనేయులు సంఘటన స్థలానికి చేరుకోని, ఆందోళన కారులకు నచ్చజెప్పి ధర్మాను విరమించారు. నిందితులను త్వరగా పట్టుకోని కఠినంగా శిక్షిస్తామని హామి ఇచ్చారు. అనంతరం బహుజనులు ఎస్సైకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల అశోక్, బీఎస్పీ శాఖ అధ్యక్షుడు భీమాశంకర్,లంబాడి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు భూక్య నరేష్, ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు, కుమ్మరి దిలీప్, వేణు, విజయ్,జింక అనిల్, విల్సన్, దేవయ్య, నారాయణలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

రుద్రంగి, ప్రభాత వార్త:

దేశంలో జర్నలిస్టుల రక్షణ చట్టం అమలు చేయాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దేశవేణి ధర్మేందర్, ఐజెయు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిగేటి సూర్యకిరణ్ అన్నారు. రాష్ట్ర ఇండియన్ జనరల్ లిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్దరించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు రోజు రోజుకు మితిమిరిపోతున్నాయని, వారికి రక్షణ కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మీడియాలో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డును జారీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాడపు అంజయ్య, బింగిశెట్టి వెంకటేష్, కురుమచలం



సత్యనారాయణ, ఎలిగేటి ప్రదీప్, పోగుల మోహన్, సుడిగేపు పరుశురాములు, తుమ్మలపల్లి శ్రీనివాస్, పడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంజెపి బాలుర గురుకుల పాఠశాలలో అండర్ - 14,17 అంతర్ జిల్లా స్థాయి క్రీడలను రీజినల్ కో ఆర్డినేటర్ వై. మనోహార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మూడు రోజుల పాటు జరగబోయే క్రీడలు, అథ్లెటిక్స్ పోటీలలో ఉమ్మడి జిల్లాలోని 17 ఎంజెపి గురుకుల పాఠశాలలు, ఆరు గురుకుల జూనియర్ కాలేజ్ సంబంధించిన సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి గురుకుల క్రీడా పోటీలకు ఎంపిక కాపాడాతారని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో గురుకుల విద్యార్థులు తమ చతురతను చాటుతూ గొప్పగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్లు ప్రిన్సిపాల్స్ ఓదెల మల్లయ్య, ప్రపుల్లా దేవి, రేవతి, రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## ఘనంగా సంకష్టహార చతుర్థి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



సకల విఘ్నాలకు అధిపతి వినాయకున్ని పూజిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భావిస్తారు. దీనిలో భాగంగా సోమవారం సంకష్టహార చతుర్థిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీమహాగణపతి దేవాలయంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఆ సంకటహార చతుర్థిరోజున భక్తులు ఉపావాస దీక్షలు చేస్తారు. చంద్రోదయం తరువాత ఉపావాస దీక్షలు విడుస్తారు. ఈ సందర్భంగా దేవాలయానికి మంథని పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం పూజారి పల్లి రాము స్వామివారిని అందంగా అలంకరించారు.

## బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సోసైటీ చేయూత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బాధిత కుటుంబాలకు టార్పాలిన్ కవర్లను అందజేసినట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నమనేని శ్రీకుమార్ తెలిపారు. సోమవారం ఇటీవల కురిసిన వానలకు ఇండ్లన్నీ ఊరువడంతో, 9 బాధితుల కుటుంబాలకు రూ.20 వేల విలువగల టార్పాలిన్ కవర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్నాల అరుణ, సోసైటీ నిర్వహకులు గుడ్ల రవి, గుడ్ల సునీల్, ఇరుకుల్ల అనిల్, నాయకులు తాళ్లపల్లి శ్రీకాంత్, గున్నాల లక్ష్మన్,పర్శయ్య, సిద్దంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులను అభినందించిన ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రామగుండం పోలీస్ కమీషనర్ రేమ రాజేశ్వరి ఐపిఎస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఐఐటి మైదానంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేసిన యువకులను అలాగే వివిధ గ్రామాల పోలీస్ సిబ్బందికి ఎస్ఐ ఎన్. శ్రీధర్ అభినందనలు తెలిపారు.



# గ్రామ సభలద్వార ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎంపిక చేయాలి

## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్

మంథని - ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేసే ముందు గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలో ఎంపిక చేయాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం మంథనిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాల లబ్దిదారుల్లో అధికార పార్టీ కార్యకర్తలకే పంపిణీ చేశారని అర్హులైన వారికి ప్రభుత్వపథకాలు దక్కటం లేదన్నారు. మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి అదేవిధంగా భూపాలపల్లి జిల్లా పరిధిలోని మల్హర్, కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో ప్రభుత్వ పథకాలైన దళిత బందు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహాలక్ష్మి పథకాల ఎంపికలో పారదర్శకత లేకుండా పోయిందన్నారు. అదికారులు లబ్ధిఆరుల ఎంపికను ఏవిధంగా చేశారు నియోజకవర్గంలో అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇల్లు లేనిన వారికి గృహాలక్ష్మి పథకాన్ని అందించాలని అదేవిధంగా నిరుపేదలైన దళితులకు దళితబంధు ఇవ్వాలని ఆయన అన్నారు. నిరుపేదలైన బిసిలు, మైనార్టీలను గర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా అధికారులు చూడాలన్నారు. దళితబంధు, గృహాలక్ష్మి, మైనార్టీ బంధు, బిసి బంధు పథకాల్లో అర్హులను అధికారులు గుర్తించి మండల అభివృద్ధి అధికారుల ద్వార లబ్దిదారులను విచారించి తుది జాబితాను ప్రకటించాలన్నారు. ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో అనర్హులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రతి నిరుపేదకు న్యాయం జరిగిందా లేదా అనే విషయంపై అధికారులు వెంటనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసేవిధంగా పెద్దపల్లి,, భూపాలపల్లి జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్‌చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, ఆజీంఖాన్, మంథని సత్యం, వేల్పుల పోచం, భండారి ప్రసాద్, పర్శవేన మోహన్‌యాదవ్, జమీల్ అహ్మద్, ఖాజామోయినోద్దీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# సిద్దపల్లి పంచాయితీలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



మండలంలోని సిద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ తాటికొండ శంకర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనే సంకల్పంతో గ్రామపంచాయితీలో స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో ఎవరిఇండ్లలో నైనా శుభకార్యాలు నిర్వహిస్తే అవసరమైన వారు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు తీసుకెళ్లి వినియోగించుకొని తిరిగి వాటిని గ్రామపంచాయితీలో అందించాలన్నారు. గ్రామంలో ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఆయన కోరారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది కనకమ్మను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాబు సతీష్, కార్యదర్శి వికాస్, నాయకులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి,ఆర్‌బిఎస్ మండల అద్యక్షుడు గడప కృష్ణమూర్తి నలవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అభివృద్ధికి బాటలు వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం

## - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని రూరల్ - ప్రభాతవార్త



తెలంగాణలోని ప్రతి గ్రామం అభివృద్దిలో పోటీ పడేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివిధాలుగా నిధులు మంజూరు చేసి ముందుకు తీసుకెలుతుందని వచ్చే ఎన్నికల్లో ప్రజలను మోసం చేయటానికి కాంగ్రెస్ గ్యారెంటీ లేని పథకాలతో ప్రజల ముందుకు తీసుకువస్తుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన మంథని మండలంలోని అడవిసోమన్‌పల్లి, నాగెపల్లి, స్వర్ణపల్లి, వెంకటాపూర్, మల్లారం, ఆరెంద, ఖాన్‌సాయిపేట, భట్టుపల్లి, ఎక్లాస్‌పూర్, రచ్చపల్లి, సూరయ్యపల్లి, కాకర్ల పల్లి, మైదుపల్లి, గంగాపురి గ్రామాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో ప్రజలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదవర్గాల వారు రాజకీయంగా ఎదుగుతే వారిని అణగదొక్కేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలుచేస్తున్నారని తమపైన అసత్య ఆరోపణలతో ప్రజలకు దూరం చేయాలనే చూస్తున్నారని ఆయన అన్నారు. 55 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఏ సామాజిక వర్గానికి న్యాయం జరుగలేదన్నారు. బిసి ఎస్సీలను వాడుకుని పదవులు పొందుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజాసమస్యలు పట్టించుకోవటంలో పూర్తిగా విఫలమైయ్యాడని అభివృద్ధి చేసిన వారికి ప్రజలు అవకాశం కల్పించాలన్నారు. మంథని నియోజకవర్గంలో బిసిలకు ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఏనాడు టికెట్ ఇవ్వలేదని కేవలం ఒకే సామాజిక వర్గానికి టికెట్ ఇస్తున్నారని ఆయన అన్నారు. తనకు సంబందం లేని విషయాలను తనకు అంటగట్టి తనపైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ నిర్ణయానికి అందరు కట్టుబడి ఉండాలి సందేఅన్నారు. ప్రాజెక్టులో భూములుకొల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఓసిపి విస్తరలో భాగంగా భూములు కొల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. గతంలో మంత్రిగాఉన్న వ్యక్తి కూడ సింగరేణి నిర్వాసితులకు న్యాయం చేయలేకపోయాడని బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వార సాధ్యమైందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే ప్రజాసమస్యలపైన పోరాడే అవకాశం ఉన్నను ఎందుకు స ్పందించటం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు పనిచేసేవారిని గుర్తించి వారిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, సూరయ్యపల్లి సర్పంచ్ భీముని పుష్ప వెంకటస్వామి, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాందీ జయంతి వేడుకలు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలో సోమవారం ఘనంగా జాతిపిత మహాత్మాగాందీ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామపంచాయితీల్లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో పలు గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలో ్ల ఎంపిపి రాచకొండ లక్ష్మి, ఈజిఎస్ సోషల్ అడిటర్ తిమ్మరాజు శరత్‌కుమార్, సర్పంచ్‌లు నీలం సరిత,బొల్లపెల్లి శంకర్‌గౌడ్, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఈటవేన కొమురయ ్య, కాటకం రవిందర్,ఆకుల ఓదెలు, తొగరి అన్నపూర్ణ, శిలారపు అనితతో పాటు ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

## రాష్ట్రానికి బాసటగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వం

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే అభివృద్ధి చెందుతుందని వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీని ఆశీర్వదించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ములుగు జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేయటమే కాకుండా రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో లేకున్నా రాష్ట్రంలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, వరంగల్‌లో ఆజాంజాహి మిల్లు, నిజామాబాద్‌లో పసుపుబోర్డు, ఆర్ఎఫ్‌సిఎల్, ఎఫ్‌సిఐ, సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం లాంటి చారిత్రక నిర్ణయాలను ప్రధానమంత్రి మోదీ తీసుకుని తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెల్లటానికి ముందుకు వచ్చాడన్నాడు. అదేవిదంగా వెనుకబడిన తరగతుల కొరకు విశ్వకర ్మపథకాన్ని ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపేలా కృషిచేస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తున్నను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంతో పాటు రాష్ట్రలో బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్‌లో పసుపుబోర్డునే ఏర్పాటు చేస్తుందన్నారు. కేంద్రం ఇచ్చే అవాస్ యోజన పథకం నిధులతో బిఆర్ఎస్ రాష్ట్రంలో గృహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిదులతో జరిగినవేనని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, పట్టణ అధ ్యక్షుడు బూడిద తిరుపతి, నియోజకవర్గం కోకన్వీనర్ నాంపల్లి రమేష్, బిజెపి మండల అధ ్యక్షుడు రాజేందర్, మహిళామోర్చ అధ్యక్షురాలు మౌనిక, నాయకులు కొండపాక సత్య ప్రకాష్, కోరబోయిన మల్లికార్జున్ పటేల్, చిదురాల మధూకర్,భోగోజు శ్రీనివాస్, రేపాక శంకర్, ఆరె ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



# ఆనందికి మంత్రి గంగుల అభినందనలు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ ఆవరణలో అక్టోబర్ 1న నిర్వహించిన తెలంగాణ స్టేట్ తొమ్మిదవ జూనియర్ అథ్లెటిక్స్ అండర్ - 14విభాగంలో బ్రౌంజ్ మెడల్ సాధించిన నల్లవెల్లి ఆనందిని ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అభినందించారు. కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి శంకర్-బారతి కుమార్త నల్లవెల్లి ఆనందిని అదిలాబాద్ స్పోర్ట్సు స్కూల్‌లో 9వ తరగతి చదువుతుంది. కాగా ఆనందిని రా ష్ట్రస్థాయిలో పథకం రావటం పట్ల కమాన్‌పూర్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను,ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్బంగా సమీకృత కలెక్టరేట్‌లో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అహింస,శాంతి మార్గంలో నడవాలని,మన దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు.ఆయన చూపిన మార్గంలో నడిచి,దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అన్నారు.అంతకుముందు అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులు,సిబ్బంది గాంధీ చిత్రపటానికి పుష్పాలు వేసి,నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి



సాయిబాబా, డిపిఆర్ఓఎస్, భీమ్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీజి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** మహాత్మ గాంధి జివితం ప్రతి ఒక్కరికి ఆదర్శం తీసుకోవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.సోమవారం జిల్లా ఎస్పి పోలీస్ కార్యాలయంలో గాంధి జయంతి సందర్భంగా గాంధి చిత్రపటానికి జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సత్యం అహింస సత్యగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప యోదుడు గాంధిజి అన్నారు. గాంధిజి సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తు నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్దతతో ఆచరించాడం వల్ల అయన కిర్త ప్రతిష్టలు విశ్వవాప్తంగా అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిఎస్పి రవికుమార్, టౌన్ సిఐ ఉపేందర్, ఆర్ఐ యాదగిరి రమేష్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నగర ప్రజల సంక్షేమమే ధ్యేయం, పార్టీలకతీతంగా అభివృద్ధి

**- నమ్మి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తున్న**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని పలు డివిజన్‌లలో అభివృద్ధి పనులకు మంత్రి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. 133 కోట్ల సీఎం హామి నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, ఎస్‌డబ్ల్యూజీ పైప్ లైన్, మంచినీటి పైప్‌లైన్, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు మేయర్ సునీల్‌రావుతో కలిసి, డ్రైనేజీ పనులకు భూమి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. తొలుత 58వ డివిజన్ చేరుకున్న మంత్రి గంగుల స్థానిక కార్పొరేటర్ గందె మాధవి మహేష్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుండి 42వ డివిజన్ క్రిష్టియన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మేచినేని వనజా అశోక్ రావుతో కలిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించిన పనులను ప్రారంభించారు. అక్కడి నుండి 40వ డివిజన్ బ్యాంకు కాలనీ రోడ్డు నెంబర్ వన్‌కు చేరుకున్న మంత్రి గంగుల స్థానిక కార్పొరేటర్ భూమాగౌడ్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుండి 17వ డివిజన్ హరిహరనగర్ రోడ్డు నెంబర్ 8లో స్థానిక కార్పొరేటర్ కోల భాగ్యలక్ష్మి ప్రశాంత్‌తో కలిసి సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఆ తర్వాత 14వ డివిజన్ మంకమ్మతోట వెంకటేశ్వర టెంపుల్ వద్దకు చేరుకుని స్థానిక కార్పొరేటర్ డిండిగాల మహేష్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు యాగండ్ల అనీల్‌తో కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుండి 15వ డివిజన్ సాయిబాబా ఆలయం వద్ద స్థానిక కార్పొరేటర్



నాగసముద్రం జయలక్ష్మితో కలిసి అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగర పౌరుల గౌరవం పెరిగేలా అద్భుత నగరంగా తీర్చిదిద్దుతున్నమని, భవిష్యత్ తరాలకు గొప్ప నగరాన్ని అందించాలనేదే లక్ష్యం అని అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు అని గెలిచిన తరువాత అందరూ నావల్లేనని, తనని నమ్మి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. గనరంలో 50 ఏళ్లలో జరగని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గతంలో ఉన్న నాయకులు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే రావడంతో నగర అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఎన్నికల వేళ పచ్చని తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు విషం చిమ్ముతున్నాయని, ఆయా పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అహింసా మార్గంలో పయనించి దేనినైన సాధించవచ్చు

**- జిల్లా యంత్రాంగం తరపున జిల్లా జైలులో టివి ఏర్పాటు చేస్తాం - జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** మనల్ని ద్వేశిస్తూ, ఇబ్బందులకు గురిచేసిన వారి పట్ల అహింసా మార్గంలో సమన్వయంతో వ్యవహరించి వారి ద్వారానే తిరిగి గౌరవించ బడేలా మిమ్మల్ని మీరు మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఖైదీలకు పిలుపునిచ్చారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కారాగారంలో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మొదటగా గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రిటీష్ వారు భారతదేశంలో సామ్రాజ్యాన్ని స్థాపించి ఎన్నో అకృత్యాలకు పాల్పడుతూ భారతీయుల్ని ఇబ్బందులకు గురిచేసిన, వాటన్నింటిని శాంతియుతంగా అహింసా మార్గంలో పోరాడిన గొప్పవ్యక్తి మహాత్మాగాంధీ అని అన్నారు. హింసాయుతంగా కాకుండా, అహింసా మార్గంలో భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటాన్ని సాగించిన మహాత్మాగాంధీని స్ఫూర్తిగా మనం ముందుకు సాగాలని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ప్రణాళికలను చర్చించే వేదికైన జి20 సమావేశానికి హాజరైన ఎందరేట దేశాదినేతలు గాంధీ సమాధికి నమస్కరించారని గుర్తుచేశారు. క్షణికావేశంలో తప్పులు చేసి ఖైదీలుగా ఉన్న వారందరూ ఇక్కడి నుండి వెళ్లె రోజున మీ తప్పులు గ్రహించి తిరిగి అలాంటివి దరిచేరకుండా మీమ్మల్ని మీరు సమన్వయ పరుచుకోని మీ కుటుంబ సభ్యులతో సమాజంలో గౌరవప్రదమైన జీవనాన్ని గడపాలని, ఒకప్పుడు మీమ్మల్ని చులకనగా చూసిన వారి నుండే తిరిగి గౌరవాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జైలులో టీవీలను జిల్లా యంత్రాంగం



తరపున సమకూర్చే ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వెంకటేశ్ మాట్లాడుతూ.. క్షనికావేశంలో తప్పులు చేయడం వల్ల జైలుకు వచ్చిన వారందరూ ఈ జైలును పరివర్తనా కేంద్రంగా భావించాలని సూచించారు. ఎక్కడైతే నేరాలు తక్కువగా ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యపడుతుందని, నేరాలను ద్వేశిస్తూ తప్పులకు వ్యతిరేకంగా మన జీవనం సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, జైలులో నిర్వహించిన ఇండోర్ క్రిడల్లో ప్రతిభ కనబరిచిన మహిళా, పురష ఖైదీలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం అతిధులను శాలువా మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జైలు సూపరింటెండెంట్ సమ్మయ్య, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, ఇతర జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మహబూబాబాద్ ఎంపి కవిత



**మల్యాల,ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని సోమవారం మహబూబాబాద్ మాలోతు ఎంపి కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ ఈవో శ్రీనివాస్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత




**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఆలయ పర్యవేక్షకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నేడు సిరిసిల్లలో మంత్రి కేటిఆర్ పర్యటన



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు పర్యటించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జగిత్యాల జిల్లాలో పర్యటన పూర్తి చేసుకుంటారు. ఆ తరువాత దర్మపురి నుంచి హెలికాప్టర్ ద్వారా సిరిసిల్లలోని నూతన ఎస్పీ భవనం వెనుకాల నిర్మించిన హెలిప్యాడ్ వద్దకు మద్యాహ్నం 3.30 గంటలకు చేరుకుంటారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వేదికగా 2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలోని 561 మంది ఎస్సీ లబ్దిదారులకు ఆర్థిక సహాయ పథకం కింద 14 కోట్ల 61 లక్షల 86 వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి కెటిఆర్ అందించనున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు, స్థల పట్టాలు అందించనున్నారు. అలాగే మంత్రి కెటిఆర్ పెద్దూరులో 516, రగుడులో 72 డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబందించి ఎంపిక చేసిన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండకల పట్టాలను అందించనున్నారు. మండెపల్లిలో 747 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 75 గజాల స్థల పట్టాలతో పాటు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరు చేస్తూ పత్రాలను అందించన్నారు. మంత్రి కెటిఆర్ పర్యటన సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఐడిఓసిలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవెన్యూ, పోలీస్, ఎస్సీ కార్పోరేషన్ అధికారులకు మార్గదర్శనం చేశారు.

# మంత్రి కేటిఆర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అక్టోబర్ 3 మంగళవారం రాష్ట్రఐటి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జగిత్యాల, ధర్మపురి శాసనసభ నియోజకవర్గ పరిధిలో పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో నూతనంగా రూ.38.4 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయ భవనాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. జగిత్యాల పట్టణ పరిధిలోని మల్యాల మండలంలోని నూకపల్లి గ్రామంలో రూ.280 కోట్లతో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో మొదటి దశలో పట్టణంలోని 3722 మంది నిరుపేద లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జగిత్యాల పట్టణంలో వ్యవసాయ మార్కెట్ సమీపంలో రూ.4.50 కోట్లతో నిర్మించిన సమీకృత వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌ను మంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు.